


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**పోలవరాన్ని ముంచింది జగన్..**

**పూర్తి చేసేది చంద్రబాబే**


- అంబటి సవాల్ హాస్యాస్పదం
- ఏ ప్రాజెక్టు నిర్మించారో చర్చకు సిద్ధమా?
- మంత్రి అనగాని సత్యప్రసాద్

5

# యూరియాపై గట్టి నిఘా

- బ్లాక్ మార్కెట్టుకు పోకుండా విజిలెన్స్ పెంచండి
- ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిల్వలు చెక్ చేయండి
- ఎరువులు పక్కదారి పట్టిస్తే లైసెన్సులు రద్దే..
- దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యత వ్యవసాయ శాఖదే
- ఎరువుల లభ్యతలో... సరఫరాలో తేడా రాకూడదు
- జిల్లాలవారీ యూరియా లభ్యతపై సీఎం ఆరా
- సీఎస్, డీజీపీ, విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్

2



## 50 ఏళ్లు హీరోగా..

# భళా బాలయ్య!




- అత్యంత అరుదైన గౌరవం
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో పేరు నమోదు
- ఈ గుర్తింపు పొందిన తొలి భారతీయ నటుడు
- కెరీర్ అర్ధ శతాబ్దం దాటినా అగ్రనటుడిగానే
- అన్ని జానర్లలో నటించిన ఏకైక హీరో

3

## బాలయ్యకు అభినందనలు

**- ఎక్స్ పోస్టులో సీఎం చందబాబు**



50ఏళ్ల సుదీర్ఘ సినీ ప్రణాణంలో ప్రజల ఆదరాభిమానాలు అందుకోవడం నందమూరి బాలకృష్ణ అంకితభావానికి నిదర్శనమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. నటుడిగా సుదీర్ఘ ప్రయాణం సాగిస్తోన్న బాలకృష్ణ పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో చేరిన సందర్భంలో ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. నందమూరి బాలకృష్ణ 50 ఏళ్లపాటు ప్రధాన హీరోగా చేసిన ప్రయాణం భారతీయ చలనచిత్ర చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయం. యూకే వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా గుర్తింపు పొందడం ఆయన అసాధారణ ప్రయాణానికి నిదర్శనం. చారిత్రక మైలురాయిని అధిగమించిన ప్రియమైన బాలయ్యకు అభినందనలు' అని చంద్రబాబు పేర్కొన్నారు. పురస్కారానికి ఎంపికైన బాలకృష్ణకు పలువురు మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు పెద్దఎత్తున అభినందనలు తెలుపుతున్నారు.

**మా కుటుంబానికి, తెలుగు సినిమాకు గర్వకారణం**

*- మంత్రి లోకేష్ అభినందనలు*

3

# సురవరంతో నా అనుబంధం వేరు



**ఇద్దరం కలిసి సాగించిన పోరాటాలెన్నో**

**సుధాకర్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న చంద్రబాబు**

**పార్ధివ దేహం వద్ద నివాళి.. కుటుంబీకులకు పరామర్శ**

హైదరాబాద్ (చైతన్య రథం): సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి పార్ధివ దేహానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌కు వెళ్లిన ఆయన.. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం సురవరం చేసిన సేవలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. సుధాకర్ రెడ్డితో తనకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉందన్నారు. గతంలో కలిసి పోరాటాలు చేసినట్టు గుర్తుచేశారు. సురవరం దేశ రాజకీయాల్లోనూ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారని తెలిపారు. ఢిల్లీలో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన ఉద్యమంలో, ఇతర అనేక సందర్భాల్లో ఆయనతో కలిసి పోరాటాలు సాగించినట్టు గుర్తు చేసుకున్నారు. "నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉండేది. ఆయనను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేను. వ్యక్తిగతంగా నేను చేసే పనులను ఆయన ప్రోత్సహించేవారు. అలాంటి మంచి మిత్రుడు, శ్రేయోభిలాషి చనిపోవడంపై సంతాపం వ్యక్తం చేస్తున్నా. ఆయన మరణం సీపీఐకి ఎంత నష్టమో.. సమాజానికీ అంతే నష్టం. ప్రత్యేకంగా దేశానికి, రాష్ట్రానికి తీవ్ర నష్టం. ఆయన సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## నాడు చెప్పా..

# నేడు చేసి చూపించా..







అమరావతి (చైతన్య రథం): కుప్పం నియోజకవర్గాన్ని కృష్ణా జలాలు తాకడంతో –చిత్తూరు జిల్లా పండుగ చేసుకుంటోంది. జులై 17న ముఖ్యమంత్రి చంద్రబాబు నందికొట్కూరు హంద్రీనీవా ఫేస్–1 కార్యక్రమంలో విడుదల చేసిన నీటి ప్రవాహం దాదాపుగా ఐదు వందల కిలోమీటర్ల మేర ప్రవహించి కుప్పం చేరుకుంటున్నాయి. దిగువన ఉన్న చెరువుల్ని నింపుతూ.. కృష్ణా జలాలు తరలి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికపై వీడియో పోస్టు చేస్తూ.. 'నాడు చెప్పా. నేడు చేసి చూపించా' అని వ్యాఖ్యానించారు. 'పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమను సస్యశామలం చేస్తానని చెప్పాను. ఆనాడు అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా. పలమనేరు, పుంగ నూరు, మదనపల్లెకు నీరిస్తానని చెప్పా. ఎవరు అడ్డుపడినా పులివెం దులకూ నీరు తీసుకెళ్తానని ఆనాడే చెప్పా' నంటూ ఎక్స్ పోస్టులో చంద్రబాబు భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు చేరడంతో.. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు నెలాఖరున కుప్పం సమీపంలోని పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు జలహారతి అర్పించనున్నారని తెలుస్తోంది. హంద్రీ నీవాతో కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సాగునీటి సమస్యలు తగ్గనున్నాయి. గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సెట్టింగ్స్‌వేసి ట్యాంకర్ల నీటిని కాలువల్లో పోసి.. నీటిని వదిలినట్టు స్కిట్ ప్రదర్శించారు. ఆ దుస్సంఘటనతో వైసీపీ పరువు పోయింది. ఐదేళ్ల అధికార కాలంలో వైసీపీ కనీసం తట్టమట్టి కూడా పక్కనెట్టలేదన్న ఆగ్రహం ప్రజల్లో వేళ్లూనుకుంది. సార్వత్రిక ఎన్నికలో అనూహ్య విజయం సాధించిన కూటమి ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడు–హంద్రీనీవాను ముందుకు తీసుకెళ్లేందుకు సంకల్పం పెట్టుకున్నారు. చంద్రబాబు గద్దెనెక్కిన క్షణం నుంచే యుద్ధ ప్రాతిపదికన హంద్రీనీవా కాల్వ పనులు మొదలయ్యాయి. అనుకున్న సమయానికి ముందుగానే కృష్ణా జలాలను కుప్పం వరకూ తీసుకెళ్లి –అపర భగీరథుడు అనిపించుకున్నారు.



## జర్నలిస్టులకు అవకాశం


జర్నలిజంలో అనుభవం ఉండి.. సమకాలీన రాజకీయ అంశాలపై సమర్ధ విశ్లేషణలు అందించగల అనుభవజ్ఞులకు ఆహ్వానం. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో అనలిస్టులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన అభ్యర్థులు.. తమ దరఖాస్తులను కింద పేర్కొన్న వాట్సాప్ నెంబర్‌కు పంపించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతోపాటు.. సరళమైన తెలుగుపై పట్టు ఉండాలి. సంక్షిప్తరూపంలో భావ వ్యక్తీకరణ చేయగల సమర్థత ఉండాలి.

*తెలుగుదేశం పార్టీపట్ల నిబద్ధత, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న జర్నలిస్టులు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేయవచ్చు.*

**దరఖాస్తులను 9440477221 మొబైల్ నెంబరుకు పీడీఎఫ్ ఫార్మాట్‌లో వాట్సాప్ చేయవచ్చు.**

టీడీపీ నాలెడ్జ్ సెంటర్,
తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

# యూరియాపై గట్టి నిఘా



- బ్లాక్ మార్కెట్టుకు పోకుండా విజిలెన్స్ పెంచండి
- ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిల్వలు చెక్ చేయండి
- ఎరువులు పక్కదారి పట్టిస్తే లైసెన్సులు రద్దే..
- దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యత వ్యవసాయ శాఖదే
- ఎరువుల లభ్యతలో... సరఫరాలో తేడా రాకూడదు
- జిల్లాలవారీ యూరియా లభ్యతపై సీఎం ఆరా
- సీఎస్, డీజీపీ, విజిలెన్స్, వ్యవసాయశాఖతో టెలీకాన్ఫరెన్స్

అమరావతి (చైతన్య రథం): వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ.. సీఎస్, డీజీపీ, వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరా వివరాలపై ఆరా తీశారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని స్పష్టం చేశారు. ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. 'ఎరువుల సరఫరా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలన్నారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత ఏవిధంగా ఉంది, సరఫరా ఎలా జరుగుతోందనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పరిస్థితిని అధికారులు వివరించారు. అవసరానికి తగ్గట్టుగానే ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులను సరఫరా చేస్తున్నారని చంద్రబాబు అడిగారు. ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్ ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా దాదాపు 70 శాతంమేర ఎరువులు రైతులకు సరఫరా అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. భారీ స్థాయిలో విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతోపాటు యూరియా, ఎరువుల స్టాక్ కూడా చెక్ చేయాలని విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే ఎరువుల సక్రమ వినియోగంపై రైతుల్లో అవగాహన పెంచాలని సీఎం సూచించారు. ఇదే సందర్భంలో ఎరువులు, యూరియా సరఫరా విషయంలో జరిగే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం ఆదేశించారు. పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలని... అదే సమయంలో ఎవరైనా ఫేక్ ప్రచారాలు చేస్తుంటే.. అలాంటి వారిని పసిగట్టి... తగురీతిన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎరువులు, యూరియా లభ్యత విషయంలో రైతులకు పూర్తి స్థాయి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి సూచించారు.

**సమన్వయం చేసుకోవాలి...**

స్థానిక అధికారులతో... జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు నిత్యం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, రవాణా, విజిలెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సమన్వయంతో రోజువారీ పరిశీలన బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా సమస్య వస్తే స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కేసులు నమోదు చేయడానికి ఎక్కడా వెనుకాడొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ధరలు పెంచి ఎరువుల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టించారని నిర్ధారణైతే... సదరు డీలర్ల లైసెన్సులు కూడా రద్దు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో సమాచారం అప్డేట్ ఏమేరకు అవుతుందని ఆరా తీసిన సీఎం... ఐఎంఎఫ్ఎస్ పోర్టల్‌లో రియల్ టైమ్ ప్రాతిపదికన సమాచారం అప్డేట్ కావడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. సాకులు చెప్పకుండా.. పోర్టల్లో సమాచారం నిరంతరం అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యధికంగా ఎరువులు అమ్ముతున్న రిటైలర్లు... తరచుగా కొనుగోలు చేస్తున్న వారు ఎవరైనా ఉన్నట్టు గుర్తిస్తే... అలాంటివారి విషయంలో వెంటనే దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాని అధికారులను ఆదేశించారు. బయట ప్రైవేట్ డీలర్లకంటే.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువుల సరఫరా ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. రిటైల్ కేంద్రాల వద్ద కానీ.. పీఏసీఎస్‌ల వద్ద కానీ యూరియా, ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మీ దార్శనికతకు అభినందనలు

*- పర్యాటకంపై ఆనంద్ మహీంద్రా పోస్టుకు సీఎం ప్రతిస్పందన*




అమరావతి (చైతన్య రథం): పర్యాటకంలో కొత్త గమ్యస్థానాలు సృష్టించాలనే ఆనంద్ మహీంద్రా దార్శనికతను అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పర్యటకంపై ఆనంద్ మహీంద్రా పెట్టిన పోస్టుకు ప్రతిస్పందిస్తూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'భవిష్యత్‌కు ఏకైక 'ఇజం' టూరిజం. ఇది ప్రజలను ఒకచోటకు చేర్చుతుంది. భిన్న సంస్కృతులను అనుసంధానిస్తుంది. సరికొత్త జీవనోపాధిని సృష్టిస్తుంది. లక్ష్యాలతో వృద్ధిని నడిపిస్తుంది. కొత్త గమ్యస్థానాలను సృష్టించాలనే మీ దార్శనికతను నేను అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో దిండివంటి అనేక మరుగునపడిన రత్నాలు ఆవిష్కరణకు వేచి ఉన్నాయి. ఆధ్యాత్మిక వారసత్వం నుండి సుందరమైన ప్రదేశాల వరకు, ఆంధ్ర రాష్ట్రం ప్రతి పర్యాటక ప్రయాణికుడికీ అనుభవాల నిధి అందిస్తుంది. ప్రపంచాన్ని ఆంధ్రప్రదేశ్‌కు స్వాగతించడంలో మాతో భాగస్వామ్యం కావాలని నేను మిమ్మల్ని, పర్యాటక ఆతిథ్య ప్రతినిధులను ఆహ్వానిస్తున్నాను' అని పేర్కొన్నారు.

# ఏళ్ల కలలు నిజమైన వేళ..!

- డీఎస్సీ ర్యాంకర్లలో విజయోత్సాహాలు
- పేదల జీవితాల్లో వెలుగులు
- వేలాది ఇళ్లలో సంతోషాల పండుగ
- ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయని జగన్
- మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో 16,347 నియామకాలు



అమరావతి (చైతన్యరథం): డీఎస్సీ మెరిట్ లిస్ట్ విడుదలతో ఏళ్ల కలలు నిజమైన వేళ... కన్నీళ్లు ఆనందభాష్పాలైన వేళ ఎన్నో ఇళ్లల్లో సంతోషాల పండుగ వచ్చింది. వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన సందర్భం. తరతరాల తలరాతలను మార్చిన అద్భుతమైన విజయోత్సవం. ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురు, నలుగురు... భార్యాభర్తలు, అన్నాచెల్లెళ్లు... కలిసి చదువుకొని, ఒకరికొకరు ధైర్యం చెప్పుకొని, చివరికి విజయతీరాన్ని చేరారు. ఇది కేవలం ఉద్యోగం కాదు, ఒక తరం కష్టానికి దొరికిన గౌరవం. పేదరికం నుండి వెలుగుల వైపు వేసిన ఓ పెద్ద అడుగు. వేల కుటుంబాల సంవత్సరాల ఎదురుచూపులకు తెరపడింది. డీఎస్సీలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు సగర్వంగా ఉపాధ్యాయ పోస్టుల్లో చేరే సుమూహర్తం ఆసన్నమయింది. ఐదేళ్ల జగన్ పాలనలో ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను నిండా ముంచేస్తే.. కూటమి ప్రభుత్వం రాగానే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 16,347 టీచర్ పోస్టుల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. పరీక్షలు అత్యంత పకడ్బందీగా ఎలాంటి వివాదాలకు తావు లేకుంగా నిర్వహించి, మెరిట్ లిస్ట్ కూడా విడుదల చేశారు. మరికొద్ది రోజుల్లోనే కలలు పండించుకుంటూ కొత్త టీచర్లు పాఠశాలల్లోకి అడుగుపెట్టనున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల్లో దివంగత ఎన్టీఆర్ డీఎస్సీ నోటిఫికేషన్ విధానం తీసుకొచ్చిన తరువాత .. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ 16వది. ఈ పదహారు డీఎస్సీల్లో 13 టీడీపీ ప్రభుత్వాల హయాంలో జారీ చేసినవే కావటం విశేషం.

రేపటి తరాన్ని ఉత్తమ పౌరులుగా ప్రతిభా పాటవాలతో తీర్చి దిద్దే ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో రాజకీయ జోక్యం కన్నా కేవలం వారి ప్రతిభ ఆధారంగానే ఎంపిక జరగాలి అనే సదుద్దేశ్యంతో దివంగత నందమూరి తారక రామారావు పాలనా హయంలో డీఎస్సీ వ్యవస్థ అమలులోకి తీసుకువచ్చారు. నాటి నుంచి ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేసి, రాత పరీక్షలు నిర్వహించి, ఆయా అభ్యర్థులు కనబరిచిన ప్రతిభ ఆధారంగానే వారికి నియామక ఉత్తర్వులు ఇవ్వడం అనే పారదర్శక వ్యవస్థ అమలులోకి వచ్చింది.

ఇప్పటి వరకు విడుదల చేసిన 16 డీఎస్సీ నోటిఫికేషన్లులో ఎన్టీఆర్ హయాంలో 3 నోటిఫికేషన్లు విడుదల చేసి టీచర్ల నియామకాలు చేపట్టారు. ఉమ్మడి రాష్ట్రం, విభజిత ఏపీలో కలిపి చంద్రబాబు మొత్తం 9 సార్లు డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేశారు. వైఎస్ హయాంలో 2 సార్లు, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో 1 సారి డీఎస్సీ నిర్వహించారు. తాజాగా నిర్వహించిన డీఎస్సీ 16వది. ఇది కూడా సీఎం చంద్రబాబు హయాంలోనే కావటం విశేషం.

జగన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు తనకు ఒక్క ఛాన్స్ ఇచ్చి అధికారం కట్టబెడితే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహణ ద్వారా పెండింగ్‌లో వున్న ఉపాధ్యాయ ఖాళీలు మొత్తం భర్తీ చేస్తానని నిరుద్యోగ యువతను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచాడు. అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగు మీడియం రద్దు చేసి ఇంగ్లీష్ మీడియం అమలులోకి తేవడం.. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి "నాడు – నేడు" పేరిట స్కూళ్లకు రంగులు వేయడం మీద పెట్టిన శ్రద్ధ పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయ నియామకాల పట్ల చూపలేదు. నిరుద్యోగులు ఆశగా కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసినా జగన్ రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ మాత్రం ఇవ్వలేదు. ఎన్నికలు ముంచుకు వచ్చిన సమయంలో నిరుద్యోగ యువతను మభ్యపెట్టడం కోసం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు నెల ముందు కేవలం 6,000 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ కోసం ఒక నోటిఫికేషన్ విడుదల చేసారు. తీరా చూస్తే ఎన్నికల కోడ్ కారణంగా ఆ నోటిఫికేషన్ అమలుకు నోచుకోలేదు. డీఎస్సీ విధానం అమలులోకి వచ్చిన తరువాత 5 సంవత్సరాలు పూర్తి కాలం పాలన చేసి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వని ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చెత్త రికార్డు సృష్టించాడు. తన ఐదేళ్ల పాలనా కాలంలో మైక్ దొరికిన ప్రతి సారి తన పాలనలో "పేద వాడికి పెత్తందార్లకి యుద్ధం" జరుగుతోందని, తాను పేదల పక్షపాతిని అని ఊదర గొట్టిన జగన్ రెడ్డి పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం ఉపాధ్యాయులను నియమించలేకపోయాడు. ఇక్కడే తెలుస్తోంది పేదల పట్ల జగన్ చిత్తశుద్ధి.

అదే సమయంలో ఇప్పటిది కాక.. ఇంతకు ముందు 12 సార్లు డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేసి అన్న ఎన్టీఆర్, చంద్రబాబు కలిసి సుమారు 2 లక్షల మంది ఉపాధ్యాయుల నియామకాలు జరిపారు. అయినప్పటికీ ఎలాంటి వివాదాలు లేకుండా నిర్వహించిన తాజా డీఎస్సీ మీద కూడా జగన్, వైసీపీ పేటీఎం బ్యాచ్ సిగ్గు ఎగ్గు లేకుండా తప్పుడు విమర్శలు చేయటం వారి దిగజారుడు తనానికి నిదర్శనం.

# 50 ఏళ్లు హీరోగా..
# భళా బాలయ్య!



- అత్యంత అరుదైన గౌరవం
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో పేరు నమోదు
- ఈ గుర్తింపు పొందిన తొలి భారతీయ నటుడు
- కెరీర్ అర్ధ శతాబ్దం దాటినా అగ్రనటుడిగానే
- అన్ని జానర్లలో నటించిన ఏకైక హీరో

హైదరాబాద్ (చైతన్యరథం): ధీరోదాత్త హీరోయిజానికి మరోపేరు. తూటాల్లాంటి మాటలతో థియేటర్ల టాప్ లేపే స్టార్‌డమ్‌కి కేరాఫ్ అడ్రస్. రికార్డుల మొనగాడు. బాక్సాఫీస్ రారాజు. మాస్ అనే పదానికి పర్యాయపదం. ఎన్ని ఉపమానాలు చెప్పుకున్నా అవన్నీ గాడ్ ఆఫ్ మాసెస్.. బాలయ్యకు సొంతం! ఆయన ఖ్యాతి ఇప్పుడు దేశం దాటి అంతర్జాతీయ స్థాయిలో మారుమోగుతోంది.

నటసింహం పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయన పేరు నమోదైంది. భారతీయ సినిమాలో 50 సంవత్సరాల పాటు హీరోగా నటించి మెప్పించినందుకు బాలకృష్ణ పేరుని యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో చేర్చుతున్నట్లు దాని నిర్వాహకులు లేఖ ద్వారా తెలియజేశారు. భారతీయ సినీ పరిశ్రమ నుంచి ఆ రికార్డ్ సాధించిన ఏకైక నటుడు మన బాలయ్యే. 50 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకున్న బాలకృష్ణ ఇప్పటికీ అగ్రహీరోగా కొనసాగుతుండడం విశేషం. సినిమా ఇండస్ట్రీకి ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఈ పురస్కారాన్ని అందించనున్నారు. ఈ నెల 30న బాలయ్యను ఈ పురస్కారంతో సత్కరించనున్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ సంతోష్ శుక్లా అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించారు. బాలయ్య 5 దశాబ్దాల సినీ ప్రస్థానం కోట్లాదిమందికి స్ఫూర్తిదాయకం అని ఆయన కొనియాడారు.

యాభై ఏళ్ళుగా వరుసపెట్టి సినిమాలు చేస్తున్నప్పటికీ నేటికీ బాలయ్యలో అదే క్రమశిక్షణ, అదే ఉత్సాహం కనిపిస్తుంటుంది. నేటికీ సూపర్ హిట్స్ ఇస్తూనే ఉన్నారు. ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. ఇప్పుడు పెద్ద హీరోలు రెండు మూడేళ్ళకు ఓ సినిమా చేస్తుంటే బాలయ్య మాత్రం ఇక నుంచి ఏడాదికి మూడు సినిమాలు చేస్తానని చెప్పారు.

**అన్ని జానర్లలో నటించిన ఏకైక అగ్ర నటుడు..**

1974లో 'తాతమ్మ కల'తో బాలకృష్ణ సినీ జీవితం మొదలైంది. మంగమ్మగారి మనవడు, సీతారామకల్యాణం, ఆదిత్య 369, భైరవ ద్వీపం, సమరసింహారెడ్డి, నరసింహనాయుడు, సింహా, అఖండ.. ఇలా క్లాస్, మాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి ఘన విజయాలు అందుకున్నారు. 1000కి పైగా రోజులు ప్రదర్శితమై 'లెజెండ్' సరికొత్త రికార్డు నెలకొల్పింది. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, సోషియో ఫ్యాంటసీ, బయోపిక్.. ఇలా అన్ని జానర్లలో నటించిన ఏకైక అగ్ర నటుడిగా బాలయ్య రికార్డు సృష్టించారు.

**అటు జాతీయ అవార్డు.. ఇటు రికార్డు**

సినీ, సామాజిక రంగాలకు చేసిన సేవలకుగానూ కేంద్ర ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని బాలకృష్ణ కొన్ని నెలల క్రితం స్వీకరించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఆయన నటించిన భగవంత్ కేసరి సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవటమే కాకుండా వాణిజ్యపరంగా కూడా విజయవంతమై ఇటీవల ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో.. ప్రతిష్ఠాత్మకమైన జాతీయ అవార్డును గెలుచుకుంది. ఈ క్రమంలో తాజాగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లండన్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్), యూకే, యుఎస్ఎ, కెనడా, స్విట్జర్లాండ్, ఇండియా, యుఏఇతో పాటు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంస్థ, వారి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాన్ని నటసింహం నందమూరి బాలకృష్ణకి ప్రదానం చేస్తున్నారు. భారతీయ సినిమాలో అత్యంత ఘనమైన ఆయన వారసత్వం ఇప్పుడు డబ్ల్యూబీఆర్ గోల్డ్ ఎడిషన్‌లో నమోదు అవుతోంది.

ఈ ప్రత్యేక గుర్తింపు బాలకృష్ణ అపూర్వమైన సినిమా జైత్రయాత్రకి లభించిన గౌరవంగా నిలుస్తుంది. 50 సంవత్సరాలు అగ్ర హీరోగా కొనసాగటం అద్భుతమైన మైలురాయి. ఇది ప్రపంచ సినిమా చరిత్రలో కూడా అత్యంత అరుదైన ఘనతగా నిలుస్తుంది. తన తండ్రి, లెజెండరీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వారసత్వాన్ని కొనసాగిస్తూనే టాలీవుడ్‌లో తన ఆల్‌రౌండ్ ప్రతిభతో, శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్, కళపట్ల అవిరామమైన నిబద్ధతతో తనదైన ప్రత్యేక గుర్తింపును బాలకృష్ణ సాధించుకున్నారు. 60 దాటినా తగ్గని ఉత్సాహం, క్రమశిక్షణ, కళాత్మకమైన నటన అన్నితరాల సినిమా ప్రేమికులను ఆయనకు అభిమాన పాత్రులను చేసింది.

అందరు కళాకారుల మాదిరిగానే బాలకృష్ణ కూడా తన మార్గంలో అనేక సవాళ్లు ఎదుర్కొన్నారు. కానీ ఆయన స్థిరచిత్తం, ధైర్యం, విభిన్న పాత్రలతో నిరంతర ప్రయోగాలు ఎప్పటికప్పుడు మారుతున్న పరిశ్రమలో ఆయనను విజేతగా నిలిపాయి.

బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అద్భుతమైన హ్యాట్రిక్ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించారు, ప్రజల విశ్వాసం, ప్రేమను మరోసారి గెలుచుకున్నారు. నిబద్ధత, డైనమిక్ లీడర్‌షిప్‌తో హిందూపూర్ రూపురేఖలు మార్చడమే కాకుండా దానిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కొత్త బెంచ్‌మార్క్‌లను సృష్టించారు.

ఇది భారతీయ సినిమాలో గోల్డెన్ బెంచ్‌మార్క్‌ను స్థాపించిన వారసత్వం. సంప్రదాయాలను గౌరవిస్తూనే నిరంతరం తనను తాను పునర్నిర్మించుకునే ఆయన సామర్థ్యం, ఒక ప్రముఖ నటుడి ప్రస్థానంగా మాత్రమే కాకుండా తరాలను కలిపే సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది.

బాలకృష్ణ గొప్పతనం సిల్వర్ స్క్రీన్‌ను దాటి ప్రజా సేవలో ఎంతగానో విస్తరించింది. గత 15 సంవత్సరాలుగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్‌గా అభాగ్యులకు వైద్యసేవలు అందించటాన్ని ఒక ఉదాత్త కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు. మోడువారిన ఆశలను చిగురింపజేస్తూ రోగులకు కొత్త జీవితాన్ని ప్రసాదించటం, నిరుపేదలకు కరుణతో ఉచితంగా ఆరోగ్య సేవలు అందించడం... ఆయన మానవతావాదానికి అద్దం పడుతుంది. ఇటు కళారంగంలో అద్వితీయ ప్రతిభ.. అటు విస్తృత సామాజిక సేవ ఒక అరుదైన కలయిక.

నటసింహం నందమూరి బాలకృష్ణకు డబ్ల్యూబీఆర్ గోల్డ్ ఎడిషన్‌లో గుర్తింపు లభించటం..అర్ధ శతాబ్దానికి పైగా స్టార్‌డమ్‌ను పునర్నిర్వచించిన ఐకానిక్ నటుడికి దక్కిన అపూర్వ గౌరవం. నటన, ప్రజా జీవితంలోనే కాకుండా ఆరోగ్య రంగంలో కూడా అనితర సాధ్యమైన సేవలందిస్తూ సామాజిక సేవలో ఛాంపియన్‌గా నిలిచిన నాయకుడు ఆయన. తరాలను స్ఫూర్తిమంతం చేసే సాంస్కృతిక రాయబారి.

## బాలకృష్ణ సినీ జైత్రయాత్రకు దక్కిన గౌరవం

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి (చైతన్యరథం): వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో నందమూరి బాలకృష్ణ పేరు నమోదు కావడం పట్ల వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. 50 సంవత్సరాల పాటు హీరోగా సాగిన బాలకృష్ణ అపూర్వమైన సినిమా జైత్రయాత్రకి దక్కిన గౌరవంగా ఈ గుర్తింపు నిలుస్తుందన్నారు. బాలకృష్ణ అటు తన తండ్రి ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూనే తన అద్వితీయమైన నటనతో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తున్నారని కొనియాడారు. అన్నితరాల సినిమా ప్రేమికులను అభిమానులుగా చేసుకున్న ప్రతిభ బాలయ్యకే సొంతమన్నారు. సినీ రంగంలోనే కాకుండా గత 15 సంవత్సరాలుగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్‌గా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించటంతో బాలకృష్ణ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు.

## అంకిత భావం, నిబద్ధత మీ సొంతం

**- బాలకృష్ణకు మంత్రి కొల్లు రవీంద్ర అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): సినీ రంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటుగా, యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో స్థానం దక్కించుకున్న నందమూరి బాలకృష్ణకి రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ హీరోగా ప్రత్యేకమైన గుర్తింపు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ద్వారా వచ్చిన సినీ వారసత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ సాధించుకున్నారని కొనియాడారు. ఆయన ప్రతిభ, నిబద్ధత, కళామతల్లి పట్ల ప్రత్యేకమైన అభిమానమే ఇంతటి గుర్తింపునకు కారణం. ఈ గుర్తింపు సినిమా విషయంలో బాలయ్య నిబద్ధత, క్రమశిక్షణ, కళల పట్ల చూపించే శ్రద్ధకు దక్కిన గౌరవంగా మంత్రి కొల్లు పేర్కొన్నారు.

## మా కుటుంబానికి, తెలుగు సినిమాకు గర్వకారణం


**- మంత్రి లోకేష్ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో నట సింహం నందమూరి బాలకృష్ణకు స్థానం దక్కటం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. సినీ రంగంలో 50 సంవత్సరాలు అద్భుతంగా పూర్తి చేసుకున్నందుకు ప్రియమైన బాల మావయ్యకు అభినందనలు. ఈ ప్రత్యేక సందర్భంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయన స్థానం సంపాదించడం మా కుటుంబానికి, తెలుగు సినిమా అభిమానులందరికీ గర్వకారణం. ఆయన అభిరుచి, క్రమశిక్షణ, కళ పట్ల ప్రేమ మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## కంగ్రాట్స్ బాలయ్య

**- మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): యూకేలోని వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఈ అవార్డుకి ఎంపికైన తొలి నటుడు బాలకృష్ణ కావడం యావత్ తెలుగు జాతికి గర్వకారణం అన్నారు. నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో కథానాయకుడిగా చేసిన వైవిధ్యమైన పాత్రలు అమోఘం అన్నారు. ఇప్పటికే 2025 జనవరిలో ఆయనకు భారతదేశంలో అత్యున్నతమైన పద్మ భూషణ్ అవార్డు లభించిందని, ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ అవార్డు వరించడం ఆయన అంకిత భావానికి నిదర్శనం అన్నారు. అదేవిధంగా ఇటీవల 71 వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో భాగంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి చిత్రం ఎంపిక అయిందని, ఈ 2025 ఇయర్ లో కూడా బాలయ్యదే హవా అన్నారు. ఈ సందర్భంగా బాలయ్యకు మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# రుడా పరిధిలో మౌలికవసతులు

- అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- గోదావరి పుష్కరాలకు ప్రణాళికలు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- రుడా మాస్టర్ ప్లాన్, గోదావరి పుష్కరాలపై సమీక్ష

రాజమండ్రి (చైతన్యరథం): రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో మౌలికవసతుల అభివృద్ధికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం రుడా మాస్టర్ ప్లాన్, గోదావరి పుష్కరాలపై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో రుడా ప్రతిపాదిత అంశాలపై వివరించారు. 3,156 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించవలసి ఉండగా.. ప్రస్తుతం 1,005 చదరపు కిలోమీటర్లతో మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ సిద్ధంగా ఉన్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన ప్రాంతాలను కూడా అనుసంధానం చేస్తూ సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందించా లని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. మాస్టర్ ప్లాన్‌పై ఉన్న అభ్యంతరాలను నోటీపై చేయాలన్నారు. రుడా పరిధిలోని పంచా యతీలు, మునిసిపాలిటీల పరిధిలో ప్రధానంగా కనీస మౌలిక



సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలపై దృష్టి సారించాలని సూచించారు. ఏ పంచాయతీ, ఏ మునిసిపాలిటీ నుంచి వచ్చే ఆదాయాన్ని కచ్చితంగా అవే పంచాయతీలు, మునిసి పాలిటీల అభివృద్ధికే ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. రుడా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించి ల్యాండ్ బ్యాంక్ ను సిద్ధం చేసుకోవాలని.. తద్వారా ఆయా భూములను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక సంస్థలు ఆదాయాన్ని సమకూర్చవచ్చన్నారు.

**గోదావరి పుష్కరాలకు ప్రణాళికలు**

రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృత ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పుష్కర యాత్రికుల కోసం విస్తృత పరిచి రహదారుల అభివృద్ధి, ప్రత్యేక మార్గాల ఏర్పాటు, ఘాట్ల వద్ద ఆధునిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పీపీపీ విధానంలో హెూటల్ మేనేజ్‌మెంట్, రెస్టారెంట్లు, సం బంధిత సేవల కోసం ప్రైవేట్ భాగస్వామ్యాలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు ఆశావహ దృక్పథంతో సమగ్ర చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, మంత్రి సూచనల మేరకు రుడా పరిధిలో ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి ప్రాధాన్యంగా చేపడతామని తెలిపారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్, బిల్డింగ్ పెనాల్టీ స్కీమ్ ద్వారా వచ్చే నిధులను రహదారులు, మురుగు కాలువలు వంటి పనులకు వినియోగిస్తామన్నారు. గోదావరి పుష్కరాల దృష్ట్యా యాత్రికుల సౌకర్యం కోసం ఘాట్ల అభివృద్ధి, విస్తృత రహదారులు, పారిశుధ్యం వంటి ఏర్పాట్లు సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమీక్షలో రుడా వైస్ ఛైర్మన్, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, సెక్రటరీ ఎం.వి.ఆర్ సాయిబాబా, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, రుడా ప్లానింగ్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**31 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో మంచి చేసే కూటమి ప్రభు త్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని జరిగిన మేలును పదిమందికి చెప్పాలని జల వనరుల మంత్రి నిమ్మల రామానాయు డు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయనిధిని పునరుద్ధరించారన్నారు. ఆదివారం పాలకొల్లు పట్టణంలో మంత్రి తన కార్యాలయం, నియోజకవర్గంలోని పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 31 మందికి రూ.20 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గంలోనే ఏడాది కాలంలో రూ.6.50 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించామన్నారు. వారం వారం పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయంగా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి వర్గాలు వైద్యఖర్చులకు సీఎంఆర్ఎఫ్ సాయం కోసం ఒకసారి దరఖాస్తు చేసుకుంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మంజూరు అయిన తర్వాత పిలిచి ఇస్తున్నామని చెప్పారు. గత జగన్ ప్రభు త్వంలో వైసీపీ నాయకులకు దరఖాస్తు చేసుకుంటే డ్రైన్ల, కాలువల వెంబడి వాటిని పడవేసేవారని, ఆ పార్టీ నాయకుడు దరఖాస్తు చేసుకుంటేనే దిక్కు లేదన్నారు. లబ్ధి పొందిన ప్రతిఒక్కరూ చంద్ర బాబు ఫొటోలు ఇంట్లో పెట్టుకుని ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా క్షేమంగా సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మంత్రి రామానాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



**అక్టోబర్ 2 నాటికి లెగసీ వేస్ట్**

# పూర్తిగా తొలగిస్తాం

**- పురపాలక మంత్రి నారాయణ**



మచిలీపట్నం (చైతన్యరథం): అక్టోబర్ 2 నాటికి ఏపీలో లెగసీ వేస్ట్ (గతంలో పేరుకుపోయిన వ్యర్థాలు) పూర్తిగా తొలగిస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ తెలిపారు. మచిలీపట్నంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును ఆదివారం ఆయన పరిశీలించారు. చెత్త బయో మైనింగ్‌పై మున్సిపల్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటి వరకు 72 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు చెప్పారు. మరో 13 లక్షల టన్నులు మిగిలి ఉందని పేర్కొన్నారు. మచిలీపట్నంలో 19 వేల టన్నుల చెత్త తొలగించినట్లు వివరించారు. అదనపు మెషీన్లతో వేగంగా చెత్త తొల గించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఘన, ద్రవ వ్యర్థాలు తొలగిం చేందుకు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ద్వారా చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నాం. రాష్ట్రంలో రోజూ 7,500 టన్నుల ఘన వ్యర్థాలు వస్తున్నాయి. వీటి నిర్వహణకు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. ద్రవ్య వ్యర్థాల నిర్వహణకు రెండేళ్లలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# బీసీల సంక్షేమానికి పెద్దపీట

- బడ్జెట్‌లో రూ.42,456 కోట్లు
- సీఎం చంద్రబాబుతోనే ప్రగతి సాధ్యం
- ఐకమత్యంతో ప్రభుత్వానికి సహకరిద్దాం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- బీసీల ఆత్మీయ కలయిక సమావేశం



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో బీసీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసి వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ ఆటోనగర్‌లో శ్రీ కృష్ణ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ హాలులో జరిగిన గౌడ, శెట్టి బలి జ, ఈడిగ, యాత, శ్రీశయనల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ కలయిక సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు కూటమి ప్రభుత్వం అండలం వేసిందని, గతం లో ఏ ప్రభుత్వం ఇవ్వనన్ని నిధులు కేటాయించి బీసీల అభ్యున్న తికి కృషి చేశామన్నారు. బీసీల సంక్షేమానికి కృషి చేస్తూ రాష్ట్ర బడ్జెట్‌లో రూ.42,456 కోట్లు కేటాయించామని ఈ సందర్భం గా గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.39,700 కోట్లు మాత్రమే కేటాయించిందని, కూటమి ప్రభుత్వం అదనం గా 21 శాతం నిధులు పెంచి బీసీల పక్షపాతి అని నిరూపించు కున్నామన్నారు. సీఎం చంద్రబాబు కీలకమైన పదవులు బీసీల కు కేటాయించి బీసీ వర్గాలకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. వైసిపి హయాంలో 16,800 మంది బీసీలకు దక్కాల్సిన వివిధ పదవులు ఇవ్వకుండా బీసీ వర్గాలను అణగదొక్కారని విమర్శిం చారు. అలాగే సుమారు 680 బీసీలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడంతో పాటు, బీసీ సామాజిక వర్గానికి అండగా నిలిచారన్నారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10శాతం కేటాయించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారమన్నారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేసామ న్నారు. చేనేత కార్మికుల మగ్గాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వడంతో పాటు జీఎస్టీ తగ్గించామన్నారు. అలాగే సెలూన్ షాపులు నిర్వహించే నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేశామన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి 540 కోట్లు ఇచ్చామని, వారి జీవన ఉపాధికి ఇబ్బందిగా ఉన్న జీవో నెంబర్ 217 రద్దు చేశామని గుర్తు చేశారు. మత్స్యకా రులకు ఇచ్చే పదివేల భృతిని 20వేలకు పెంచి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించామన్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఆదరణ పథకం పునరుద్ధరించి రూ.1000కోట్లు కేటాయించామ న్నారు. ఈ పథకం ద్వారా 1,50,000 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- 30 ఎకరాల్లో అంతర్జాతీయ సదుపాయాలు
- క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభం
- పాల్గొన్న శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- ప్రత్యేక ఆకర్షణగా సినీ హీరో నారా రోహిత్



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి జోన్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, 30 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడాసదుపాయాలను కల్పించబోతున్నామని క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 29న జరగను న్న నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ తారక రామ స్టేడియంలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీలను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, సినీ హీరో నారా రోహిత్ ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి పోటీల ను ప్రారంభించారు. క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. తొలుత ఆర్చరీ కోర్టును సందర్శించి యారో విడిచిపెట్టడంతో పాటు రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో మంత్రి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం క్రీడారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. అంతర్జాతీయ క్రీడారంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు రాణిస్తున్నారంటే సీఎం చంద్రబాబే కారణమన్నారు. ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని అన్నారు. తిరుపతిలో క్రీడారంగాన్ని ప్రోత్సహించే దానికి 30ఎకరాల కేటాయించామన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి నగరం కూడా క్రీడాహబ్‌గా మారనుంద న్నారు. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీని స్థాపిస్తున్నామన్నారు. మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక మార్పులను తీసుకొస్తున్నారన్నారు.

### శాప్ చరిత్రలోనే తొలిసారి స్పోర్ట్స్ డే

శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు గతానికి భిన్నంగా శాప్ చరిత్రలోనే జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా, క్రీడా కారులకు ప్రయోజనకంగా నిర్వహిస్తున్నామని వివరించారు. దానిలో భాగంగానే అమరావతి ఛాంపియన్‌షిప్ పేరుతో జిల్లా స్థాయి, జోనల్ స్థాయి పోటీలను ముగించుకుని రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్మరించుకుంటూ ఈనెల 29వ తేదీన విశాఖపట్టణంలో జరిగే నేషనల్ స్పోర్ట్స్ డే వేడుక ల్లో సీఎం చంద్రబాబు చేతులమీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామనన్నారు. క్రీడాంధ్రప్రదేశ్ సాధనకు సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో పనిచేస్తున్నారన్నారు. అలాగే ప్రతీఏటా ఇదే మాదిరిగా నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహించేం దుకు శాప్ బోర్డు నిర్ణయిందన్నారు. దీనికి సంబంధించి త్వర లోనే పాలసీని కూడా తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

### ప్రత్యేక ఆకర్షణగా నారా రోహిత్

క్రీడలను ప్రోత్సహించడంలో నారా కుటుంబం ఎల్లవేళలా ముందుంటుందని సినీ హీరో నారా రోహిత్ మరోసారి రుజువు చేశారు. రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి నారా కుటుంబం కృషి చేస్తుందని వివరించారు. దేశఖ్యాతిని పెంపొందించడంలో క్రీడాకారుల పాత్ర కీలకమన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శాప్ ఎండీ పీఎస్.గిరీషా, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, హ్యాండ్ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ హరిప్రసాద్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా బాబురెడ్డి, శాప్ డైరెక్టర్లు రమణారావు, రవీంద్రనాథ్, ఎండీ.రమేష్, పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు, కె.జగదీశ్వరి, సంతోష్‌కుమార్, రజినీ పాల్గొన్నారు.

# పోలవరాన్ని ముంచింది జగన్..

- ప్రాజెక్టును పూర్తి చేసేది చంద్రబాబే
- అంబటి సవాల్ చూస్తే నవ్వొస్తుంది
- ఏ ప్రాజెక్టు నిర్మించారో చర్చకు సిద్ధమా?
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్ట్‌పై సీఎం చంద్రబాబు చర్చకు వస్తారా అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు సవాల్ విసరడం చూస్తే నవ్వొస్తుందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అసలు ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏ పని చేయకుండా వైసీపీ నేతలు సవాళ్లు విసరడం చూసి జనాలు నవ్వుకుంటున్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పోల వరం ప్రాజెక్ట్‌ను వరదల్లో ముంచేశారు. రివర్స్ టెండరింగ్ అంటూ డయాఫ్రం వాల్‌ను విధ్వంసం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా పోలవరం నిర్వాసితులకైనా, పునరావాసానికైనా ఖర్చు చేశారా? ఐదేళ్ల పాలనలో 3.40 శాతం పనులు కూడా చేయలేదు. బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. అసలు పోలవరం ప్రాజెక్ట్ నాకు అర్థం కావడం లేదు..ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేను అంటూ అంబటి చెప్పిన మాటలు మరిచిపోయినట్టు ఉన్నారు. జగన్ హయాం లో 26 నెలల పాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాష్ట్రంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునైనా సందర్శించి వేగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకోలేదు. తన రాజకీయ జీవితంలో ఏదో ఒకసారి మంత్రి పదవి అనుభవించి అపర జ్ఞానిలా అంబటి ఫీలవు తున్నారు. అసలు రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్‌ను మీరు నిర్మించారో చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 33 మంది చనిపోయారు..గుండ్లకమ్మ, పులిచింతల, ఎర్రకాలువ ఇలా అనేక ప్రాజెక్టుల గేట్లు జగన్‌రెడ్డి అసమర్థ పాలనలో కొట్టుకు పోయాయి..దమ్ముంటే వీటిపై చర్చకు వస్తారా? అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను ఐదేళ్లు గాలికొదిలేసి దోపిడీలు, కుంభకోణాలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం పనులపై సీఎం చంద్రబా బు సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ముడుసార్లు పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించి నిర్వాసితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి రూ.12,157 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం సాధించాం. రూ.990 కోట్లతో చేపట్టిన నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం 500 మీటర్లు పూర్తయింది.

ఎడమ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయి. నిర్వాసితులకు ఆరేళ్ల తర్వాత పరిహారం సొమ్ము రూ.1000 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఆరు ప్యాకేజీల కింద రూ.450 కోట్ల విలువలైన పనులకు శ్రీకారం చుట్టాం. రాష్ట్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్ట్ రూ.6,705 కోట్లు కేటాయించాం. ఇప్పటివరకు పోలవరం పనులు 80 శాతం పూర్తయ్యాయి. ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులు విజయవంతంగా పూర్తి చేశాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసేలా చర్యలు తీసుకుం టున్నాం. మీలా పోలవరంపై ఐదుసార్లు అప్పుడు పూర్తవుతుంది, ఇప్పుడు పూర్తిచేస్తామని అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం లేదు. చెప్పిన టైం ప్రకారం ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగు నీరు అందిస్తాం. అది మా నాయకుడి విజన్. నిజంగా దమ్ముంటే అంబటి రాంబాబు పోలవరంపై చర్చకు రావాలి. మేము చర్చకు సిద్ధంగానే ఉన్నాం. అసలు పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత, నైతికత వైసీపీ నాయకులకు లేదని హితవుపలికారు.

# విశాఖలో తొలి ప్రకృతి వైద్య కళాశాల

- వచ్చే ఏడాది నుంచి ప్రవేశాల ప్రారంభం
- రెండుచోట్ల ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు
- ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాలలు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): గత పాలనలో ఘోరంగా తయారైన ఆయుష్ వైద్యసేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది. ఆయుర్వేద, హెూమియో, యునాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యల ను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో విశాఖలో తొలి నేచర్ క్యూర్ వైద్యకళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్య త పరీక్షల ప్రయోగశాల కూడా రాబోతుందని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపా రు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం 2016-17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్యకళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అప్పటి ప్రభుత్వం చేసిన కృషిని ఆ తరువాత అధికారంలోనికి వచ్చిన గత ప్రభుత్వం కొనసాగించకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించింది. ఆ తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్యకళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయి. గట్టి ప్రయత్నాలతో కేంద్రం నుంచి మూడేళ్ల తరువాత నిధుల విడుదల అవుతున్నాయి. దీని వల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయి.

### ప్రకృతి వైద్య కళాశాలలో 2026-27 నుంచి ప్రవేశాలు

విశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వై ఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడక లతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణ పనులు కూడా పూర్తయ్యే దశలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హెూమి యో, యూనాని వైద్యసేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్‌కు అనుమతి ఇస్తుంది. గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.

### నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు

నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.

### విశాఖలోనే ఆయుర్వేద మందుల తయారీ, క్వాలిటీ టెస్టింగ్

విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగ నుంది.

### కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి

కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హెూమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.

### ఆయుర్వేద వైద్య కళాశాలలకు ప్రతిపాదనలు

నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటు ఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి వెల్లడించారు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

# పాతపట్నంలో 'స్త్రీ శక్తి మహాసభ విజయవంతం

### సీఎం చంద్రబాబు చొరవతో మహిళల్లో ఆత్మవిశ్వాసం, కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెల్లడి



పాతపట్నం, (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా అమలు చేసిన "స్త్రీ శక్తి" ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యుడు మామిడి గోవిందరావుపై కృతజ్ఞతతో సుమారు 5000 మంది మహిళలతో భారీ అభినందన సభను నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే పేర్ల మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సభ వేదిక వద్దకు భారీగా చేరుకుని పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. తరువాత పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న పలువురు మహిళలు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం వల్ల తాము నిజమైన ఆర్థిక సాధికారతను అనుభవిస్తున్నామన్నారు. ప్రతిరోజు విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గి ఆర్థిక స్వావలంబన కలుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి చారిత్రక పథకాలను అమలు చేయాలన్నా, మహిళలకు ఆర్థిక చేయూత కల్పించాలన్నా, ఒక్క తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికే సాధ్యమని కొనియాడారు. అలాగే నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పలువురు సీనియర్ మహిళా ప్రజా ప్రతినిధులకు సన్మానం చేసి గౌరవించారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# దంపతుల ఆత్మహత్య

### కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం, చైతన్యరథం): నియోజకవర్గంలో గార మండలం అంపోలు గ్రామంలో కొల్లి అప్పారావు, లలిత దంపతులు ఆత్మహత్యకు పాల్పడి మరణించారు. సమాచారం తెలిసిన శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ హుటాహుటీన రిమ్స్ హాస్పిటల్‌కు చేరుకున్నారు. మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అధికారులు బాధ్యతగా పనిచేయాలి

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచన

గుడివాడ, (చైతన్యరథం): అనుకోని సమస్యలు, అవాంతర ఘటనల వల్ల...ప్రజలు,రైతాంగం ఇబ్బందులు పడకుండా అధికారులు బాధ్యతతో పని చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు.మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో శిధిలావస్థకు చేరిన నెహ్రాలి డ్రైన్ కల్వర్టు ఆదివారం ఉదయం కుంగి పోయింది. దోసపాడు చానల్ నుండి ఈ కల్వర్టు ద్వారానే నెహ్రాలి పరివాహక 15వేల ఎకరాలకు సాగునీరు సరఫరా అవుతుంది. ఈ ప్రమాదంతో సాగునీటి సమస్యలు ఎదురవుతాయేమోనని రైతులు ఆందోళనలో మునిగిపోయారు. మండలంలోని అత్యధిక గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ప్రధాన మార్గం కావడంతో, భారీ వాహనాల రాకపోకలకు అవంతరాలు తలెత్తనున్నాయి. స్థానిక రైతంగం ద్వారా విషయం తెలుసుకొని హుటాహుటిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఘటనా స్థలానికి చేరుకొని కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి, రైతాంగం నీటి సంఘాల చైర్మన్లు... టిడిపి నాయకులతో మాట్లాడారు. అనంతరం ఫోన్లు చేసి ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి ఉన్నత అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..... దోసపాడు చానల్ నెహ్రాలి డ్రైన్ మధ్య కల్వర్టు నిర్మించేందుకు ఇప్పటికే రూ. 35.75 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. వర్కు ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్ త్వరగతిన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పామన్నారు. భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదిక ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పరివాహక రైతాంగానికి నీటి సమస్యలు రాకుండా ఇతర మార్గాల ద్వారా సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. సమస్య తీవ్రతను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజలు, రైతులేవరు ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి నాయకులు సీతయ్య, నంబూరి రాకేష్, సింగరాల రాధాకృష్ణ, రాఘవరెడ్డి, తోట వెంకటేశ్వరరావు,దారం శ్రీను, నేరుసు నాగరాజు, మందపాటి నాగరాజు, అశోక్, దారం కనక నరేంద్రం, గండి సత్యనారాయణ, అంజిరెడ్డి, బాబిరెడ్డి,%ణ%. ప్రదీప్, రాజేష్, పలువురు రైతులు, ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, డి ఈ కామేశ్వరరావు ఉన్నారు.



# వెంటాడుతున్న అల్పపీడనాలు



అమరావతి, (చైతన్యరథం): ఐఎండీ సూచనల ప్రకారం వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమబెంగాల్

తీరాలకు ఆనుకుని సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ. తెలిపింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పొంగిపొర్లే వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయరాదన్నారు. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడదాం

### బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన పిలుపు

బొబ్బిలి, (చైతన్యరథం): మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణా న్ని కాపాడుకుందామని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. ఆదివారం బొబ్బిలి కోట లో గ్రీన్ బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బేబినాయన పర్యావర ణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహా ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బేబినాయన మాట్లాడుతూ పకృతికి హాని క లిగించే ఖరీదైన రంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహా లు వినియోగించి,పర్యావరణానికి హాని చేయవ ద్దని హితవు పలికారు. మట్టిలో నీటిలో త్వరి తంగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని,ఇత ర పదార్థాలతో చేసిన వి గ్రహాలను వినియోగించి మన భావితరాలకు ము ప్పు కొనితేవడం మంచి ది కాదని, పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హి తంగా జరిపి ప్రకృతిని కాపాడాలని అన్నారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరు బాధ్యతతో ఈ విషయం పై శ్రద్ధ వహించి పర్యావ రణ పరిరక్షణకు నడుం కట్టాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు,సుం కరి సాయి రమేష్, చిం తా, శారద, శ్రీధర్, కృష్ణమూర్తి సత్యరాజు గ్రీన్ బెల్ట్ అధ్యక్షుడు ఎస్ వి రమణమూర్తి, వెంకటనాయుడు,సత్యంనాయుడు, బాల భాస్కరరావు,ల క్ష్మణరావు,వెంకటరమణ,చప్ప అప్పలనాయుడు, సింహాచలం తదిత రులు పాల్గొన్నారు...



# గత జగన్ పాలన మూడు ముక్కలాటతోనే సరి

## రాజధాని నిర్మాణంపై వైసీపీ నిర్లక్ష్యంపై మండిపడ్డ మునిసిపల్ మంత్రి నారాయణ



ఏలూరు, (చైతన్యరథం): ఏ రాజకీయ నాయకుడు జగన్ రెడ్డిలా మూర్ఖంగా వ్యవహరించరని మునిసిపల్ మంత్రి నారాయణ పేర్కొన్నారు. బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి రాజధాని విషయంలో బాధ్యతగా వ్యవహరించలేదన్నారు. తన పాలనంతా మూడు ముక్కలాటగానే నడిచిందన్నారు. ధప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంపై కొంతమంది వైసీపీ నేతలు చేసే దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవరూ నమ్మొద్దని ఏపీ మంత్రి నారాయణ పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని చాలా సురక్షితమని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాట ఆడారన్నారు. ఎక్కడా రాజధాని కట్టలేదని ధ్వజమెత్తారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొని మాట్లాడారు. 2014, 2019లో రూ. 9 వేల కోట్లు రాజధానికి ఖర్చు పెడితే అదంతా నాశనం అయ్యిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమరావతిలో అనేక సమస్యల్ని పరిష్కరించిందని వెల్లడించారు. అమరావతి క్యాపిటల్ సిటీ వర్క్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్, మూడు రిజర్వాయర్లు, 22,500 క్యూసెక్కుల వాటర్ పంప్ చేసే సిస్టం పనులను చాలా నాణ్యతగా చేపట్టామని వెల్లడించారు మంత్రి నారాయణ. వీటిని నెదర్లాండ్స్ వారి వద్ద డిజైన్ చేయించామని వివరించారు. అమరావతిపై జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే మార్చి 31వ తేదీకి అధికారులకు 4000 అపార్ట్‌మెంట్‌లలో 250 అపార్ట్‌మెంట్లు తప్పా మిగతావి ఇచ్చేస్తున్నామని స్పష్టత ఇచ్చారు. 360 కిలోమీటర్ల ట్రంకు రోడ్డు పనులను సంవత్సరంన్నర లోగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



# ఆపదలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరా

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా నిలుస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతగా ఉండాలని అన్నారు.

కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గంలోని కొవ్వూరు మండలంలో చాగల్లు, ఊనగట్ల, చంద్రవరం, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం, దారవరం, నందిగంపాడు గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ. 2,97,062ల ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మారకపోతే కనుమరుగైపోతారు

## వైసీపీకి మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరిక



నిడదవోలు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని కందుల అన్నారు. ఆదివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలకు ప్రజల మద్దతు లేకపోయినా అవాకులు చవాకులు పేలడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైసీపీ అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదన్నారు. ఇప్పటికైనా వాస్తవ దృక్పథంతో రాజకీయాలు చేస్తే ప్రజల్లో కనీసం ఉనికిని కాపాడుకో గలుగుతారన్నారు. మారకపోతే కనుమరుగవడం ఖాయమని హెచ్చరించారు. పెద్ద ఎత్తున దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కుల, మత, పార్టీ, ప్రాంత, వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శక విధానంలో సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఒకవేళ పొరపాటున అర్హులెవరికైనా పెన్షన్ తొలగిస్తే మళ్లీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కొందరు ఎలాంటి వైకల్యం లేకుండా పెన్షన్ పొందుతున్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. అటువంటి వారికి చెక్ పెడతామన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పష్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జడ్పీటీసీ సూరిబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో 59 మందికి రూ.29.72 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాల పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణకు మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# గణపతి మండపాలకు క్యూఆర్ కోడ్

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఎస్పీ నరసింహకిషోర్ వెల్లడి



రాజమహేంద్రవరం, (చైతన్యరథం): వినాయక మండపాలకు పోలీసులు క్యూఆర్ కోడ్ జారీ చేయనున్నారు. ఆన్లైన్ విధానంలో దరఖాస్తులను పరిశీలించి, నేరుగా వాటిని నిర్ధారించుకుని ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఎస్పీ నరసింహకిషోర్ తెలిపారు. డీజే సౌండ్ వచ్చే అధిక శబ్ద కాలుష్యంతో మనుషులు, జంతువుల ప్రాణాలకు ముప్పు వాటిల్లనున్న నేపథ్యంలో వాటికి అనుమతులు ఇవ్వలేమని వెల్లడించారు. సాధారణ సౌండ్ బాక్సులు ఏర్పాటు: చేసుకోవచ్చన్నారు. తాత్కాలికంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి పది గంటల తరువాత ఎలాంటి కార్యక్రమాలు జరపకూడదన్నారు. ఇతర మతాల ప్రజలు, వారి ప్రార్థన మందిరాలక అసౌకర్యం కలగకూడదన్నారు. నిమజ్జనాలకు చిన్నారులకు తీసుకురాకూడదన్నారు. అనుమతి లేనిదే ఫ్లెక్సీలు పెట్టకూడదన్నారు.

#### నిమజ్జనాలకు ఏర్పాట్లు

నిమజ్జనం జరిగే ప్రదేశాలను ఇప్పటికే గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సౌకర్యం, గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది, మంటలను ఆర్పే పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. దీనికి సంబంధించి రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

# గీత కులాల అభ్యుదయమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి

### పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్, కుడుపూడి సత్తిబాబు, వీరంకి

విజయవాడ, (చైతన్యరథం): గీత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కలుగీత కులాలకు మద్యం షాపుల్లోనూ, బారుల్లోనూ 10 శాతం రాయితీ కల్పించడం పట్ల కల్లు గీత కులాల సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లో ది కృష్ణ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ హాల్‌లోగౌడ శెట్టిబలిజ శ్రీశైల యాత ఈడిగ లకు సంబంధించిన గీత కులాలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి పాల్గొన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగానే నిలుస్తుందని బీసీ సంక్షేమానికి అనేక నిధులు వెచ్చిస్తున్నారని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వానికి సత్తిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు అందవలసిన నిధులను పక్కదారి మళ్లించి తీరని అన్యాయం చేసిందని అన్నారు. బీసీల అభ్యుదయం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి రాజకీయ రంగంలో బీసీలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు. బీసీలు ఎప్పుడు కూడా తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞతతో పనిచేస్తున్నారని తెలిపారు. బీసీ సామాజిక వర్గంలో చేతివృత్తులు కులవృత్తి చేసుకునేవారు అధికంగా ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అందుకోసం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. త్వరలోనే ఆదరణ పథకం ప్రారంభించి ప్రభుత్వం ద్వారా పనిముట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. బీసీల అభ్యుదయానికి మంత్రి సుభాష్ తానూ కలిసి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నట్లు చైర్మన్ సత్తిబాబు తెలిపారు. ఈ సమావేశానికి గీత కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మహిళాభ్యుదయమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## మహిళా సాధికారత విజయోత్సవ సభలో శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ




సత్తెనపల్లి, (చైతన్యరథం): సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు స్త్రీ శక్తి పథకంతో మహిళా సాధికారత విజయోత్సవ సభలో శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. స్త్రీ శక్తి విజయోత్సవ సభకు భారీగా మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. మహిళా సాధికారత కోసం పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి సత్తెనపల్లి మహిళా లోకం ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఆడబిడ్డలను అక్కా చెల్లమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకువచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలను చేసుకుని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. మహిళా సాధికారత మహిళ స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. మహిళలు ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పించామన్నారు. రోజు పనిచేసే మహిళలకు, విద్యార్థినులకు చిన్నపాటి మహిళ ఉద్యోగస్తులకు ఉచిత బస్సు పథకం ద్వారా ప్రయాణ ఖర్చులు భారం తగ్గుతుందన్నారు. మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. తల్లికి వందనం, దీపం-2, స్త్రీ శక్తి పథకాల ద్వారా మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తల్లికి వందనం బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా నిలిచిన పథకమన్నారు. తల్లికి వందనంతో పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలనే ఆలోచనలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకి అండగా నిలిచారన్నారు. దీపం పథకం ద్వారా మహిళలు వంటింటి కష్టాలను కూటమి ప్రభుత్వం దూరం చేసిందన్నారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటంతో మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. పీ4కు అనుసంధానం చేసిన ఆడబిడ్డ నిధి పథకంతో పేద కుటుంబాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. సొంతంగా వ్యాపారాలు స్వయం ఉపాధికి వెసులుబాటు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పిన విధంగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు భరోసాగా నిలిచారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీలకు ఒకటో తేదీన వేతనాలు అందజేస్తున్నామన్నారు. గ్రామైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా మూడు లక్షల నుంచి 20 లక్షల వరకు మహిళలకు రుణాలు అందిస్తున్నామన్నారు. ఉన్నతి 11 ద్వారా ఎస్సీ ఎస్టీలకు మంజూరు చేసే రుణ పరిమితిని 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రెండున్నర లక్షల మహిళలని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# దొంగే దొంగ అని అరవడం వైసీపీ నైజం

## వైసీపీ, బొల్లా విమర్శలపై విరుచుకుపడిన చీఫ్‌విప్ జీవీ

పల్నాడు, (చైతన్యరథం): నూజెండ్ల ఘటనలో పొడిచింది, గాయపడింది వైకాపా వారేనని, ఈ సంఘటనతో తెలుగుదేశం పార్టీకేమి సంబంధమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నిలదీశారు. వినుకొండలో బొల్లా పెంచి పోషించిన రౌడీయిజానికి చెల్లిస్తున్న మూల్యమే ఈ ఘటనలని పేర్కొన్నారు. రెండు కుటుంబాల మధ్య పాత తగాదాలతో జరిగిన గొడవకు బొల్లా రాజకీయ రంగు పులిమారన్నారు. జాతరలో జరిగిన ఘర్షణకు మంత్రి లోకేష్, తనకు, మక్కెనకు ఎలా అంటగట్టాలని చూస్తారని ప్రశ్నించారు. వైకాపా, బొల్లా పెంచిన పోషించిన రౌడీయిజం వల్లనే గతంలో రషీద్ హత్యకు గురయ్యాడన్నారు. నిజాలు కళ్లముందు కనబడుతున్నా నిస్సిగ్గుగా వైకాపా నేతల తప్పుడు ప్రచారాలు చేస్తారా? అని ధ్వజమెత్తారు. అయిదేళ్లలో 5వేలమంది బీసీల ఉసురు తీసిన హత్యారాజకీయాలు వైకాపా చరిత్రలో కనిపిస్తాయన్నారు. సొంతబాబాయి వివేకా హత్యకేసులో అవినాష్ రెడ్డి అరెస్టు వైకాపా నిజస్వరూపానికి నిదర్శనమన్నారు. స్వార్థం కోసం బాబాయినే చంపించిన జగన్ పట్ల వైకాపా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగితే డిపాజిట్లు రాని వైకాపా రిగ్గింగ్ గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.

# కుప్పం నియోజకవర్గానికి చేరుకున్న కృష్ణా జలాలు

శాంతిపురం, (చైతన్యరథం): హంద్రీనీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ కాలువ ద్వారా కృష్ణానది జలాలు ఆదివారం కుప్పం నియోజక వర్గానికి చేరుకున్నాయి. ఆదివారం ఉదయం కుప్పం నియోజకవర్గం రామకుప్పం నుండి ప్రవేశించిన నదీ జలాలు శాంతిపురం మండలం మీదుగా కుప్పం పరమ సముద్రం చెరువు కు సాయంత్రం చేరుకున్నాయి.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో గుండె శెట్టిపల్లి వద్ద హంద్రీనీవా కాలువలో కృష్ణానది జలాలకు జల హారతి పట్టారు. రైతులు ప్రజలు నరి జలాల్లో జలకాలాటలు ఆడి ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. కుప్పం ప్రజల జీవనాడి హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు రావడంతో రైతుల కళ్లలో ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఈ సందర్భంగా కుప్పం ప్రజానీకం అపర భగీరథుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకె కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల నాయకులు విశ్వనాథ్ నాయుడు,ఉదయ్ కుమార్, ఆర్ ఎస్ మని, చంద్ర, విజయరామిరెడ్డి, నాగరాజు, రాజేంద్ర మరియు పలువురు ముఖ్య నాయకులు నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాల్లో ఆధ్యాత్మికశోభ ఉట్టిపడాలి

## మతసామరస్యం పాటించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామారావు పిలుపు

ఉయ్యూరు, (చైతన్యరథం): ఉయ్యూరు సర్కిల్ కార్యాలయంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ రామారావు మండపాల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలను నియమ నిబంధనలను వివరించారు. మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ముందుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు మున్సిపాలిటీ, పంచాయతీల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సొంత స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు యజమాని అనుమతి తీసుకోవాలన్నారు. మండపాలు, విగ్రహాలు ఎక్కడ ఏర్పాటు చేసిన ప్రజలకు ట్రాఫిక్కుకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.డీజే ల ఏర్పాటుకు అనుమతి లేదు. నిర్దిష్ట ప్రమాణాలతోనే మైకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి 8 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు జరపకూడదన్నారు. హుండీలు, విలువైన వస్తువులు ఉంచితే పూర్తి బాధ్యత కమిటీ వారి వహించారు. విద్యుత్ కనెక్షన్ కోసం ఆ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరక్కుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఇసుక, మంచి నీళ్ల డ్రమ్ములు పందిరికి అందుబాటులో ఉంచాలన్నారు. సాంస్కృతి కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు జరపరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు వద్దనుంచైనా బలవంతంగా చందాలు వసూలు చేయకూడదన్నారు. బలవంతపు వసూళ్ళపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా క్యూలైన్స్, బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన సమయంలో మద్యం సేవించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించకూడదన్నారు. నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఊరేగింపు తేదీలు, కార్యక్రమం వివరాలను ముందుగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. వాహన డ్రైవర్లు ఆధార్ కాపీలు, వివరాలు ఇవ్వాలన్నారు. మండపాల ఏర్పాటు వివరాలు, నోటరీ పత్రం పోలీస్ స్టేషన్లో సమర్పించాలన్నారు.

# మానవతామూర్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

## పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయనిధి : పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు, (చైతన్యరథం): పేదవారికి, ఆర్థికంగా తోడ్పాటు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపకరిస్తుందని పెనమలూరు ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ పేర్కొన్నారు. పెనమలూరు నియోజకవర్గం పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని కంకిపాడు మండలం, పెనమలూరు మండలం, తాడిగడప మున్సిపాలిటీ, గ్రామాలకు చెందిన 14 మందికి సుమారు 9లక్షల 83వేల 560 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద బడుగు వర్గాల ప్రజలు, హాస్పిటల్ వెళ్లి నగదు చెల్లించిన పేదవారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఆయా వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారన్నారు. గడచిన సంవత్సరంలో 782 మందికి 7 కోట్ల 27 లక్షలు రూపాయల మేర పేదవారికి ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా భావిస్తున్నానన్నారు. మానవతా దృక్పథంతో స్పందించి తన ద్వారా చేరిన విజ్ఞాపనలను పరిగణనలోకి తీసుకుని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న మంత్రులు మండిపల్లి, బీసీ జనార్దన్




# ఐకమత్యంగా టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

## పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దామచర్ల పిలుపు

ఒంగోలు, (చైతన్యరథం): పార్టీ నాయకులంతా ఐకమత్యంగా ఉంటూ, పార్టీ ప్రతిష్ఠను నిలబెట్టే విధంగా వ్యవహరించాలని ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఒంగోలు జిల్లా పార్లమెంటరీ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఒంగోలు నగరంలోని పీఏజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి ఇచ్చిన అందరం సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష పదవి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అంతిమ నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆ నిర్ణయాన్ని మనందరం గౌరవించాలని జనార్ధన్ కోరారు. ఈ సమావేశంలో పార్టీ



పరిశీలకులుగా వచ్చిన గుమ్మడి సంధ్యారాణి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, మంత్రి స్వామి, జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జిలు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు, లోకేశ్‌కు కృతజ్ఞతలు

విఖపట్నం, (చైతన్యరథం): సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చిత్ర పటాలకు విశాఖలో డీఎస్సీ అభ్యర్థులు. నిరుద్యోగులు క్షీరాభిషేకం చేశారు. డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



# జగన్.. వైసీపీ నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే

## - నరసరావుపేట పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి



నరసరావుపేట, (చైతన్యరథం): జగన్ .. వైసీపీనేతలు సహా వారు పెంచిపోషిస్తున్న అవినీతి మీడియా... కూటమిప్రభుత్వ సుపరిపాలనపై, ప్రజలు ఆదరిస్తున్న పథకాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో టీడీపీ శ్రేణులు మరింత చురుగ్గా వ్యవహరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.

ఆదివారం నరసరావుపేటలోని నవయుగ ఫంక్షన్ హాల్లో జరిగిన పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి. పార్లమెంట్ పరిశీలకులుగా పార్టీ నాయకత్వం నియమించిన జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఏపీ.ఎస్. ఆర్.టీ.సీ చైర్మన్, మాజీఎంపీ కొనకళ్ల నారాయణరావు, పార్టీ రాష్ట్ర నాయకులు మందలపు రవి, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్‌తో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి నేతలు మాట్లాడారు.

### వైసీపీపై టీడీపీ శ్రేణులు రాజీలేని పోరాటం చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్టుగా జగన్ అనే విషనాగు... వైసీపీ అనే విషవృక్షం బారి నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడాల్సిన బాధ్యత టీడీపీపైనే ఉందన్న ప్రత్తిపాటి.. వైసీపీని ప్రజలు రాష్ట్రం నుంచి తరిమికొట్టేరోజులు దగ్గర్లోనే ఉన్నాయని చెప్పారు. ప్రజల సంతోషం.. సంక్షేమం కోసం నిబద్ధతతో పారదర్శకంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్న వైసీపీపై పార్టీ శ్రేణులు రాజీలేని పోరాటం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భావితరాల సంక్షేమం.. రాష్ట్రప్రగతికోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని.. శ్రమను ప్రజలు అర్థం చేసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో చీఫ్ విప్ జీ.వి. ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీ నారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వాస్తవాల వక్రీకరణ తగదు

## భూమన వ్యాఖ్యలపై టీటీడీ అభ్యంతరం

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానంపై వైకాపా నేత భూమన కరుణాకర్రెడ్డి వ్యాఖ్యలు సరికాదని తితిదే ఓ ప్రకటనలో ఖండించింది. “గత ప్రభుత్వ హాయంలో అలిపిరిలోని 20 ఎకరాల స్థలాన్ని ఒబెరాయ్ హోటల్‌కు కేటాయించారని టీటీడీ తెలిపింది. దీనిపై హిందూ సంఘాలు, స్వామీజీలు, భక్తులు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 2024 నవంబర్ 18న జరిగిన తితిదే బోర్డు సమావేశంలో అలిపిరిలోని భూమిని ఒబెరాయ్ హోటల్కు కాకుండా తితిదేకు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించారని తెలిపింది. ఈ క్రమంలో ఉత్తరం వైపు స్వామి పాదాల చెంత ఉన్న భూమిని తితిదేకి ఇవ్వడానికి అంగీకరిస్తూ.. ఆ భూమికి బదులుగా రోడ్కు అవతల వైపు భూమిని కేటాయించాలని టూరిజంశాఖ కోరింది. దీనిపై 2025 జులై 22న జరిగిన బోర్డు సమావేశంలో తితిదే పాలక మండలి ఆమోదం తెలిపింది. అలిపిరి–చెర్లోపల్లి రోడ్డులో దక్షిణం వైపు ఇప్పటికే పలు నిర్మాణాలు జరిగాయి. దీంతో దక్షిణం వైపు ఉన్న భూమిని టూరిజం శాఖకు కేటాయించి, తిరుమలకొండకు ఆనుకుని ఉత్తరం వైపుగా ఉన్న పవిత్ర భూమిని తితిదే తీసుకుంది. వాస్తవాలు ఇలా ఉంటే. భక్తుల మనోభావాలతో ముడిపడిన అంశాలపై ఆరోపణలు చేయడం సబబు కాదు” అని తితిదే ఓ ప్రకటనలో తెలిపింది.

# వైభవంగా వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులు

సర్వేపల్లి, (చైతన్యరథం): శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జ్యోతమ్మకు ఆలయ ఈఓ బాలసుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు సంప్రదాయ స్వాగతం పలికారు. సోమిరెడ్డి కుటుంబసభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భగవాన్ వెంకయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం వెంకయ్య స్వామి రథోత్సవాన్ని ప్రారంభించారు.ఆలయ మర్యాదల ప్రకారం సోమిరెడ్డి దంపతులకు సత్కారం జరిగింది.భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి 43వ ఆరాధనోత్సాల్లో భాగస్వామిని కావడం, పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని సోమిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలని, ప్రజలందరికీ మంచి జరిగి అందరూ సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని స్వామి వారిని కోరుకున్నానన్నారు. వెంకయ్య స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కొనసాగుతుండటం గొప్ప విషయమన్నారు. ఆశ్రమ పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉచితంగా విద్యాభ్యాసం చేస్తున్నారు..జూనియర్ కళాశాల ప్రారంభించే సన్నాహాలు కూడా జరుగుతున్నాయి శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమం మన సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



# నేడు హిందూపురం పార్లమెంటరీ కమిటీ సమావేశం

### పాల్గొంటున్న మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు పార్టీ ప్రముఖులు, టీడీపీ శ్రేణులు తరలిరావాలని పల్లె పిలుపు



పుట్టపర్తి, చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు సూచనతో పుట్టపర్తి టీడీపీ జిల్లా కార్యాలయంలో ఉదయం 9 గంటలకు జరిగే హిందూపురం పార్లమెంట్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులుగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డితోపాటు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. పుట్టపర్తి టీడీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించే హిందూపురం పార్లమెంట్ కమిటీ సభ్యుల సమావేశానికి పుట్టపర్తి నియోజకవర్గంలోని మండలాలు, పుట్టపర్తి పట్టణ టీడీపీ ముఖ్య నాయకులు టీడీపీ మండల పార్టీ కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు, పార్టీ యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ కమిటీ కన్వీనర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, టీడీపీ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.



# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### పాల్గొన్న ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే సునీత, ధర్మవరం ఇన్చార్జి శ్రీరామ్

రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు రూరల్ మండలం బండమీద పల్లి గ్రామంలో రాజ్యాంగ సృష్టికర్త, బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి, రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామకుప్పంలో ప్రవేశించిన హంద్రీనీవా

## భక్తి శ్రద్ధలతో జలహారతులు



రామకుప్పం, (చైతన్యరథం): హంద్రీ-నీవా జలాలు ఆదివారం రామకుప్పంలో ప్రవేశించాయి. జలాల ప్రవేశానికి కూటమి నేతలు కర్పూర హారతులు ఇచ్చారు. శనివారం రాత్రి వర్థికుప్పం మీదుగా రాజుపేట కు నీరు చేరుకోవడంతో పెద్ద సంఖ్యలో కూటమి నేతలు అక్కడికి చేరుకొని విశేష పూజలు చేసి చల్లటి పానీయాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 87 శాతం పనులు పూర్తి చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం 13 శాతం పనులు చేయకపోగా ఎన్నికల సమీపిస్తున్న వేళ సినిమా సెట్టింగ్లు చేసి ప్రజలను మోసగించాలన్నారు. ప్రజలు తెలుసుకుని చంద్రబాబు నాయుడుని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నెల రోజులకే హంద్రీ-నీవా పనులకు గాను నిధులు కేటాయించి పనులు పునః ప్రారంభించారు. కుప్పం ప్రజలకు శాశ్వతంగా సాగు త్రాగునీరుకు పుష్కలంగా నీరు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశల కృషి చేశాడని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మొట్టమొదటిగా హంద్రీ-నీవా ప్రాజెక్టుకు ఎక్కడా లేనివిధంగా కోట్ల రూపాయలతో నిధులు సమకూర్చి అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి నరసింహులు నేతలు, నేతలు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, గంట్ల రెడ్డి, రఫీ, రవి రెడ్డి, విశ్వనాథ్, వెంకటాచలం, వెంకటరమణ, టీవీ రవి, విజయ్ రెడ్డి, రామలింగారెడ్డి, బాలరాజు, సుబ్రి ,అవినాష్, మంజునాథ్, ఆదిల్, సురేష్, బిజెపి రాజసింహ, ఆనంద్ పాల్గొన్నారు.



# శ్రీశైలం ప్రాజెక్టుకు నిదానంగా వరద

సున్నిపెంట, (చైతన్యరథం): శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం నిదానంగా కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్ఫ్లో, 71,386 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,775 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881,50 అడుగుల మేర నీరు ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 196.11 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



# ఆర్థికంగా మహిళల బలోపేతమే సీఎం చంద్రబాబు లక్ష్యం

### పథకాల అమలులో కూటమి జోరు ఓర్వలేక వైసీపీ బేజారు, స్త్రీ శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాలు అమలు, మరోపక్క మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని చూసి వైసీపీకి గుబులు రేగుతోందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో సీఎం చంద్రబాబు మరింత అద్భుతమైన పాలన అందిస్తారని అన్నారు. శింగనమల మండల కేంద్రంలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంపై స్త్రీ శక్తి విజయోత్సవసభ నిర్వహించారు.



శింగనమల మండల కేంద్రానికి బస్సులో మహిళలుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రయాణించారు. అనంతరం మహనీయులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి మహిళలతో కలిసి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆ తర్వాత స్త్రీశక్తి విజయోత్సవ సభకు హాజరయ్యారు. ఈ సభలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం మహిళలకు బలోపేతం చేస్తుందన్నారు. వారిని ఆర్థికంగా నిలపడమే లక్ష్యంతో ముందుకు పోతుందన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని విధాలుగా తోడుగా నిలుస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్కు నియోజకవర్గ మహిళల తరపున ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. ఉచితంగా బస్సులో వెళ్లి తమ పిల్లలను బడిలో చేర్పించి "తల్లికి వందనం" డబ్బులు అందుకొని తిరిగి అదే బస్సులో ఇంటికి వెళ్లి " ఉచితంగా అందుకున్న గ్యాస్ సిలిండర్" ద్వారా మంచి వంటలను చేసుకొని తినవచ్చు తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే వైసీపీ ప్రతి పనిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. 4 వేలు, 6 వేలు, 15 వేలుగా పెన్షన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తల్లికి వందనం కింద చదువుతున్న పిల్లలందరికీ ఆర్థిక సహాయం, దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అమలుతో వైసీపీ పార్టీ ఖాళీ అవుతోందని భయాందోళనతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎదురు దాడి చేశారు. వెరిఫికేషన్లో అర్హత ఉన్న పెన్షన్లను మళ్లీ తిరిగి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనతో ప్రతి వర్గం సంతోషంగా ఉందన్నారు. ఇది జీర్ణించుకోలేక వైసీపీ పార్టీ నాయకులు ప్రజలకు మభ్యపెట్టె కార్యక్రమాలు చేస్తున్నారనాన్నరు. అటువంటి కార్యక్రమాలను ప్రజలు ఎవరు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ మహిళలు, ఆరు మండలాల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచాలి

*కేంద్ర హోంమంత్రి అమిత్‌షా - అఖిల భారత స్పీకర్ల సమావేశం*



న్యూఢిల్లీ: స్పీకర్ పదవి గౌరవాన్ని, ఆ గౌరవాన్ని కాపాడుకోవ డంలోని ప్రాముఖ్యతను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విశదీక రించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండూ సభ నియమాల ప్రకా రం కచ్చితంగా సభా కార్యకలాపాలు జరిగేలా చూసుకోవాలని నొక్కి చెప్పారు. ఢిల్లీ శాసనసభలో రెండురోజుల అఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇవాళ కేంద్ర మంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. చారిత్రాత్మకంగా, తమ గౌరవాన్ని కోల్పో యిన అసెంబ్లీలు 'భయంకరమైన పరిణామాలను' ఎదుర్కొన్నా యని కూడా ఈ సందర్భంగా హెచ్చరించారు. స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచడానికి నాయకులు కృషి చేసేలా ఈ అఖిల భారత స్పీకర్ల సమావేశం అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. మన దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి నిష్పాక్షిక వేదికను అందించడా నికి మనం పరితపించాలి. సభల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిష్పా క్షిక వాదన చేయాలి. సభ పనితీరు.. సంబంధిత సభ నియమాల ప్రకారం జరిగేలా చూసుకోవాలి. మన దేశ సుదీర్ఘ చరిత్రలో అసెంబ్లీలు తమ గౌరవాన్ని కోల్పోయినప్పుడల్లా, మనం భయంక రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చింది' అని అన్నారు. కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికై వందేళ్లు అయిన సందర్భంగా ఆమహనీయుడిని అమిత్ షా స్మరించుకున్నా రు. శతాబ్ది ఉత్సవాల విశిష్టతను అమిత్ షా నొక్కి చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీతో కలిసి పగలు, రాత్రి పనిచేసిన వల్లభాయ్, ఇంకా భారతదేశ శాసన సంప్రదాయాలకు పునాది వేసి, నేటి ప్రజాస్వామ్యం పనిచేయడానికి వీలు కల్పించిన విఠల్‌భాయ్ పటేల్‌ను గుజరాత్ రాష్ట్రం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించే ముందు కేంద్ర మంత్రి షా.. భారత దేశపు మొట్టమొదటి కేంద్ర శాసనసభ స్పీకర్ అయిన విఠల్‌భాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్థాపించబడిన బ్రిటిష్ ఇండియా ద్విసభ శాసనసభలోని దిగువ సభ అయిన సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్‌గా విఠల్ భాయ్ పటేల్ పనిచేశారు.

# ఈసీ, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయి

*మరోసారి రాహుల్‌గాంధీ ఎదురుదాడి*



అరారియా: బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి భారత ఎన్నికల కమిషన్, భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ అదివారం నాడు విమర్శల దాడి కొనసాగిం చారు. విపక్ష పార్టీలకు వ్యతిరేకంగా ఈసీఐ, బీజేపీ కలిసి పనిచేస్తు న్నాయని ఆరోపించారు. బీహార్‌లోని ఆరారియాలో రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్‌తో కలిసి మీడియా సంయుక్త సమా వేశంలో రాహుల్ మాట్లాడారు. బీహార్ లో ఓట్ల చోరీ జరగనీ యమని అన్నారు. సరైన ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'ఎన్నికల కమిషన్ ప్రవర్తన ను మార్చ డం కోసమే మేము ఒత్తిడి చేస్తున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. బిహార్ ఎన్నికల్లో ఓట్ల చోరీని జరగనీయం. మీరు మహారాష్ట్రలో దొంగిలించారు. హర్యానాలో ఓట్ల చోరీ చేశారు. కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగినట్టు చాలా స్పష్టంగా చూపించాం. ఇక్కడ ఎంత మాత్రం ఓట్ల చోరీ జరగనీయం' అని రాహుల్ స్పష్టం చేశారు.

**జవాబివ్వడంలో ఈసీ విఫలం**

ఓట్ల చోరీ ఆరోపణలపై తామడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో ఈసీ విఫలమైందని రాహుల్ అన్నారు. ఎన్నికల సంఘం తటస్థంగా లేదని, ఈసీఐ, ఎన్నికల కమిషనర్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ అఫిడవిట్ సమర్పించకుంటే ఆరోపణలు నిరాధారమని భావించాల్సి వచ్చిందని ఈసీ చెబుతోందని, అనురాగ్ ఠాకూర్ ఇదే తరహా ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించినప్పటికీ ఆయనను అఫిడవిట్ సమర్పించమని అడగ లేదని ఆయన పేర్కొన్నారు. మహాఘట్ బంధన్‌పోల్ మేనిఫెస్టోపై అడిగినప్పుడు, రైతులకు సంబంధించి చాలా ఐడియాలు ఉన్నాయని, రైతు ప్రయోజనాల పరిరక్షణకు మేనిఫెస్టో కమిటీ కసరత్తు చేస్తోందని చెప్పారు. మహాకూటమిలోని పార్టీలన్నీ బీహార్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు.

**ఓటర్ అధికార్ యాత్ర విజయవంతం**

ఓటర్ అధికార్ యాత్ర విజయవంతమైందని, ప్రజలు స్వచ్ఛం దంగా యాత్రలో పాల్గొంటున్నారని రాహుల్ చెప్పారు. కోట్లాది మంది బిహారీలు ఓట్ల చోరీ జరిగిందని నమ్ముతున్నారని, ఓటర్ అధికార్ యాత్రకు ప్రజల నుంచి పెద్దఎత్తున వస్తున్న మద్దతే ఇందుకు నిదర్శనమని అన్నారు. ససారాంలో ఆగస్టు 17న ప్రారం భమైన ఈ యాత్ర సెప్టెంబర్ 1న పాట్నాలో జరిగే ర్యాలీలో ముగియనుంది.

# బీహార్ ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీలు



పాట్నా: బిహార్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగా యం టూ విపక్షాలు తీవ్ర విమర్శల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీ మహిళలకు ఓటరు కార్డులు జారీ అయినట్టు తాజాగా వెలుగుచూసింది. ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రా నా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్ అనే ఇద్దరు మహిళలకు ఇటీవల ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. దీనిపై కేంద్ర హోం చర్యలకు దిగింది. వారి పేర్లను వెంటనే తొలగించాలని యం త్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై జిల్లా మెజిస్ట్రేట్ వెంటనే తక్షణ ఆదేశాలు ఇవ్వడంతో ఓటర్ల జాబితా నుంచి ఇద్ద రు పాకిస్థానీ మహిళల పేర్లు తొలగించే ప్రక్రియ ప్రారంభమైం ది. 'నిర్దిష్ట సమాచారం మేరకు ఓటర్ల జాబితాలో ఇద్దరు పాక్ మహిళల పేర్లు కనిపించాయి. వెరిఫికేషన్ తర్వాత ఫామ్-7ను పూర్తి చేసి వారి పేర్లు తొలగించేం దుకు చర్యలు తీసుకుంటాం. హోం మంత్రిత్వ శాఖ నుంచి మాకు ఈ మేరకు ఆదేశాలు వచ్చాయి' అని భాగల్పూర్ డీఎం డాక్టర్ నావల్ కిషోర్ చౌదరి తెలిపారు. అయితే ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు ఆయన వెల్లడించలేదు. హోంమంత్రిత్వ శాఖ విచారణ ప్రకా రం ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్‌లకు ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. ఫిర్దోషియా 1956లో మూడు నెలల వీసాపై, ఇమ్రాన్ మూడేళ్ల వీసాపై భారత్‌కు వచ్చారు. భాగల్పూరు జిల్లాలోని భికన్ పూర్‌లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఈ ఇద్దరు మహిళలు వయో వృద్ధులు కావడంతో సరైన సమాచారం కూడా ఇవ్వలేకుండా ఉన్నారని తెలుస్తోంది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించా లని హోం శాఖ ఆదేశాలతో విచారణ ప్రారంభించి నోటీసులు పంపినట్టు అధికారులు తెలిపారు.

**గగన్‌యాన్ మిషన్..**

# తొలి ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం





భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ అంతరిక్ష ప్రాజెక్టులో ఇస్రో మరో ముందడుగు వేసింది. క్రూ మాడ్యూల్‌కు సంబంధించిన తొలి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్టును విజయ వంతంగా నిర్వహించింది. వాయుసేన, నౌకాదళం, డీఆర్డీవో, కోస్ట్ గార్డ్ సంయుక్త సహకారంతో ఈ పరీక్షలు చేపట్టింది. ఈ ప్రయో గంలో భాగంగా మాడ్యూల్ నమూనాను హెలికాప్టర్ సాయంతో నింగిలోకి తీసుకెళ్లి.. కిందికి జారవిడిచారు. పారాచూట్ల సాయం తో ఆ మాడ్యూల్ వేగాన్ని తగ్గించుకుంటూ సముద్ర జలాల్లో సుర క్షితంగా దిగింది. మానవసహిత అంతరిక్ష ప్రయోగాల సమయం లో వ్యోమగాములు భూమికి సురక్షితంగా తిరిగి వచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు. మాడ్యూల్ భూ వాతావరణంలోకి ప్రవేశించిన ఆనంతరం దాని వేగ నియంత్రణ, ల్యాండింగ్ విషయంలో పారా చూట్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్టమైన ఈ వ్యవస్థ పనితీరును పరీక్షించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు

సమాచారం. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో చేపట్టిన గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో అనేక పరీక్షలు నిర్వహిస్తోంది. జూలైలో సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌కు సంబంధించి రెండు హాట్ టెస్టులను విజయవంతంగా చేపట్టింది. 2027లో తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇటీవల వెల్లడించారు.

# పారిపోయేందుకు నొయిడా నిందితుడి యత్నం

**- కాళ్లపై కాల్పులు జరిపిన పోలీసులు**





అదనపు కట్నం కోసం భార్యను చంపిన భర్త కస్టడీ నుంచి తప్పించుకుని పారిపోతుండగా అతడిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడి కాలికి గాయాలయ్యాయి. ప్రాణా లకు ఏమీ కాలేదు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా డు. నోయిడాకు చెందిన విపిన్ భాటి తన భార్య నిక్కి భాటిని అదనపు కట్నం కోసం వేధించాడు. ప్రతీ నిత్యం అత్తింటి వారం దరూ నిక్కిపై దాడి చేస్తూ వచ్చారు. గురువారం విపిన్, విపిన్ తల్లి దయ కలిసి నిక్కిపై దాడి చేశారు. రక్తం వచ్చేలా కొట్టారు. తర్వాత పెట్రోల్ పోసి నిప్పంటారు. తీవ్రగాయాలపాలైన నిక్కి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. ఈ నేపథ్యంలోనే పోలీసులు విపిన్‌ను నిన్న అరెస్ట్ చేశారు. ఈ ఉదయం నిక్కి తండ్రి భికారీ సింగ్ పాయ్‌లా మీడియా తో మాట్లాడుతూ 'వాళు హంతకులు..వాళ్లను కాల్చి చంపాలి. వాళ్ల ఇంటిని కూల్చేయా లి. వాళ్లు నా కూతుర్ని హింసించారు. అత్తింటి వారందరూ కలిసి ఆమెను చంపేశారు. కుట్రలో అందరికీ భాగం ఉంది' అని అన్నారు. కొన్ని గంటల తర్వాత పోలీస్ కస్టడీలో ఉన్న విపిన్ తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలోనే పోలీసులు అతడిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడి కాలికి గాయాలయ్యాయి. పోలీసులు అతడ్ని పట్టుకుని ఆస్పత్రి లో చేర్పించారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నాడు. దీనిపై సీనియర్ పోలీస్ అధికారి సుధీర్‌కుమార్ మాట్లా డుతూ 'మేము విపిన్‌ను ఈ రోజు అతడి ఇంటికి తీసుకెళ్లాము. భార్య నిక్కిని కాల్చడానికి ఉపయోగించిన లిక్విడ్ ఉన్న బాటిల్ రికవర్ చేసుకోవడానికి వెళ్లాం. అప్పుడు విపిన్ ఓ పోలీసు దగ్గరి నుంచి తుపాకిని లాక్కున్నాడు. కాల్పులకు తెగబడ్డాడు. ఈ నేప థ్యంలోనే మేము కూడా ఎదురు కాల్పులు జరిపాం. దీంతో అత డి కాలికి గాయమైంది' అని తెలిపారు. కాలి గాయంతో ఆస్పత్రిలో చేరిన విపిన్ మీడియాతో మాట్లా డుతూ 'నేను నా భార్యను ఏమీ చేయలేదు. తనంతట తానే చనిపోయింది. ఏ ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవలు ఉండవు చెప్పండి' అని అన్నాడు.

# అభ్యంతరాలపై మీమాంస వద్దు

**- ట్రంప్‌ను సీరియస్‌గా తీసుకుంటే మంచిది**

**- భారత్‌కు నిక్కీ హేలీ సూచన**



రష్యానుంచి చమురు కొనుగోళ్ల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాన్ని భారత్ సీరియస్‌గా తీసుకోవాలని అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సూచించారు. భారత్‌కు మంచి మిత్రురాలిగా ఆమెకు పేరున్న విషయం తెలిసిందే. న్యూఢిల్లీ– వాషింగ్టన్ మధ్య తాజా విభేదాలను ఉద్దేశించి ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు.

"రష్యానుంచి చమురు విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలి. దాని పరిష్కారం కోసం వీలైనంత త్వరగా శ్వేతసౌధంతో కలిసి పనిచేయాలి. దశాబ్దాలుగా రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్యనున్న స్నేహం, విశ్వాసమే.. ప్రస్తుత ఒడుదొడుకులను దాటేందుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుంది.

వాణిజ్యంలో, రష్యా చమురుపై అభిప్రాయభేదాలు వంటివి పరిష్కరించుకోవడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు అవసరం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు న్యూఢిల్లీలో మిత్రులుండాలి అన్న అంశం చాలా ముఖ్యమైంది. దానిని ఏమాత్రం విస్మరించకూడదు" అని ఆమె పోస్టు చేశారు.

ఆంక్షలు విధించి భారత్‌ను అమెరికా దూరం చేసుకోవడంపై నిక్కీ హేలీ గతంలో కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనాను ఎదుర్కోవాలన్న వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు ట్రంప్ నిర్ణయాలు విపత్కరంగా మారాయని ఇటీవల ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె స్పందిస్తూ "ప్రపంచంలో ఆరోవంతు జనాభాకు కేంద్రం భారత్. అత్యంత యువ జనాభాతో చైనాను దాటేసింది. మరోవైపు డ్రాగన్ జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్" అని పేర్కొన్నారు.

మరోవైపు భారత్‌లాంటి మిత్రదేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరం చేసుకోవడంపై మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. భారత్, అమెరికా మధ్య పోరు దురదృష్టకరమని అభివర్ణించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ మధ్య ఈ పోరాటం దురదృష్టకరం. సాధారణ వ్యాపార విధానంలో నిజమైన దౌత్య ప్రయత్నం లేకుండా గొప్ప దేశాలు ఎల్లప్పుడూ ప్రజలకు అల్టిమేటంలు ఇవ్వడం ద్వారా గొప్పతనాన్ని ప్రదర్శించవు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో చర్చలు పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయి. కానీ ఇప్పుడు కొంచెం ఎక్కువ ఆదేశాలు, ఒత్తిడితో జరుగుతున్నాయి" అని జాన్ కెర్రీ తెలిపారు.

రష్యానుంచి భారత్ చమురు దిగుమతి చేయడంపై అమెరికా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి ఈ చమురు సొమ్ము ఉపయోగపడుతోందని.. భారత్ అవసరం వెతక్కొని వ్యాపారం చేస్తోందని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో తీవ్ర ఆరోపణలు చేశారు. ట్రంప్ 25శాతం పెనాల్టీలను భారత్ దిగుమతులపై విధించారు. ట్రంప్ కార్యవర్గం కీలక నాయకులు న్యూఢిల్లీపై తరుచు నోటికొచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు చమురు ధరలు పెరిగితే 150 కోట్లమంది ప్రజలు ఇబ్బంది పడతారని భారత్ వాదిస్తోంది.

# ఉక్రెయిన్‌కు మళ్లీ ఆయుధాలు

**- మళ్లీ 3350కిపైగా క్షిపణులు పంపనున్న అమెరికా**

**- అంతర్జాతీయ మీడియా వర్గాల సమాచారం**



ఉక్రెయిన్ –రష్యా మధ్య శాంతి చర్చలకు ప్రయత్నిస్తోన్న అమెరికా.. ఉక్రెయిన్ గగనతల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు 3,350కి పైగా ఎక్స్టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను అందచేయనుంది. ఆయుధ సామగ్రిని కీవ్‌కు అందించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపినట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఆయుధ ప్యాకేజీకి యూరోపియన్ దేశాలు నిధులు సమకూరుస్తున్నట్టు తెలిపాయి. దాదాపు ఆరువారాల్లో ఈ క్షిపణులు కీవ్‌కు చేరుకుంటాయని సమాచారం. అయితే 240నుంచి 450 కి.మీ పరిధి కలిగిన ఈఆర్ఎఎమ్ క్షిపణులను రష్యాపైకి ప్రయోగించాలంటే ఉక్రెయిన్ పెంటగాన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అమెరికా అధికారులు పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలను సరఫరా చేసే విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు రష్యా భూభాగంలోని లక్ష్యాలను ఛేదించడానికి అమెరికా రూపొందించిన లాంగ్–రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్‌ను వినియోగించకుండా పెంటగాన్ అడ్డుకుంటున్నట్టు పలు నివేదికలు సూచిస్తున్నాయి. మాస్కో చేపడుతున్న దాడులకు దీటుగా ఆయుధాలను ఉపయోగించకుండా కీవ్ సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పేర్కొన్నాయి. యుద్ధం ముగింపునకు తాను ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇరుదేశాల నేతలు ముందడుగు వేస్తుండకపోవడంతో ట్రంప్ ఈ చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపాయి.

రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్‌కు సహాయంగా అగ్రరాజ్యం పలుమార్లు పెద్దమొత్తంలో ఆయుధ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌కు 32.2 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, అత్యాధునిక క్షిపణులు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు అమెరికా విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని అమెరికా చట్టసభకు తెలియజేశామని విదేశాంగ శాఖ తెలిపింది. ఇందులో 15 కోట్ల డాలర్లు అమెరికా ఇప్పటికే అమ్మిన ఆర్మర్డ్ వాహనాల నిర్వహణకు, 17.2 కోట్ల డాలర్లు ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు వినియోగిస్తారు. ఉక్రెయిన్ దారుణమైన దాడులకు గురవుతున్న కారణంగా కీవ్‌కు మరిన్ని ఆయుధాలు పంపుతున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో మరోసారి క్షిపణులను అందజేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

# కుప్పకూలిన రైల్వే వంతెన

***- చైనాలో ప్రమాదం.. 12మంది దుర్మరణం***

వాయువ్య చైనాలోని చిన్న ప్రావిన్సులో ఓ ప్రధాన నదిపై నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన కూలి 12మంది మృతిచెందారు. మరో నలుగురు గల్లంతైనట్టు అధికారిక వార్తాసంస్థ తెలిపింది. నదీ జలాలకు 55 మీటర్ల ఎత్తున 16 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ వంతెనపై 16మంది కార్మికులు ఒకచోట పనిచేస్తుండగా.. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ప్రమాదం సంభవించింది. ఉక్కు తీగ తెగిపోవడంతో వంతెన రెండు ముక్కలుగా వేలాడుతూ కనిపించింది. గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం పడవలు, హెలికాప్టర్లు, రోబోలను రంగంలో దించారు.



# మానవరహిత పోలీసు సేవ

**- దుబాయ్‌లో అందుబాటులోకి స్మార్ట్ ఠాణాలు**

**- ఏఐ ఆధారిత పాలనలో మరో ముందడుగు**




ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతికతను ప్రజాసేవలకు జోడించి.. మరింత మెరుగైన ఫలితాలను సాధించే ఉద్దేశంతో దుబాయ్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ముఖ్యంగా ఏఐను విరివిగా వాడి.. ప్రజా సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా, వారంలో 24 గంటలు పనిచేసేలా స్మార్ట్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించింది. దీనిద్వారా 4 విభాగాల్లో పదుల సంఖ్యలో సేవలను ప్రజలకు అందజేయనుంది. ఇవి 27చోట్ల అందుబాటులో ఉంటాయి. మానవ జోక్యం లేని పూర్తి ఆటోమేటిడ్ స్మార్ట్ పోలీస్ స్టేషన్‌ను డ్రాగన్ మార్ట్‌లో ప్రారంభించింది. దీంతో కృత్రిమ మేధ ఆధారిత పాలనలో దుబాయ్ ప్రపంచ నాయకత్వ స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. పౌరులు, పర్యాటకులకు ఇప్పుడు 24 గంటలూ పూర్తిగా ఆటోమేటెడ్, మానవ జోక్యంలేని పోలీసు సేవలు 27 ప్రదేశాల్లో అందుబాటులోకి వచ్చాయి. మధ్య ఆసియాలో స్మార్ట్ పోలీస్ స్టేషన్లు తొలిసారి తీసుకొచ్చిన దుబాయ్.. విప్లవాత్మక ఆవిష్కరణకు తెరతీసింది. ఈ స్టేషన్లు పోలీసు సిబ్బంది లేకుండానే స్వీయ ఆధారిత సేవలు అందిస్తూ రోజుకు 24 గంటలు, వారం పొడవునా అందుబాటులో ఉంటుంది. సాంప్రదాయ పోలీస్ స్టేషన్లకు బదులుగా వేగవంతమైన, సురక్షితమైన, సంపూర్ణంగా డిజిటల్ ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ప్రతి స్మార్ట్ పోలీస్ స్టేషన్‌లో దుబాయ్ పౌరులకు ఎమిరైట్స్ ఐడీ, పర్యాటకులకు పాస్‌పోర్ట్‌తోనూ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపి గుర్తింపును ధ్రువీకరిస్తారు. స్కార్లు, ప్రింటర్ల వంటి సౌకర్యాలతో పత్రాలను పూర్తిచేసి, అవసరమైతే వీడియో ఇంటర్‌ఫేస్ ద్వారా విధుల్లో ఉన్న పోలీస్ అధికారిని కలవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎస్ఎంఎస్ ద్వారా రిఫరెన్స్ నెంబరు, రశీదు వస్తుంది. తదుపరి చర్య కోసం ఫిర్యాదను తగిన పోలీసు విభాగాలకు పంపి, సులభంగా ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది. అరబిక్, ఇంగ్లీష్, స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్, రష్యన్, చైనావంటి ఏడు భాషల్లో సేవలు అందుబాటులో ఉంటాయి. నాలుగు ప్రధాన విభాగాల్లో మొత్తం 45 డిజిటల్ సేవలు అందజేయనున్నాయి.

# చికెన్ రాప్‌లో మానవ వేలు

***షాక్‌కు గురైన కస్టమర్.. కోర్టులో కేసు***



రెస్టారెంట్ ఫుడ్‌లో ఆహారేతర వస్తువులు, పురుగులు కనిపించిన సంఘటనలు చూసేఉంటాం. ఆహారంలో బొద్దింకలు, పురుగులు, బ్లేడులు, వెంట్రుకలు రావడం.. వినియోగదారులు గొడవ చేయడం చదివే అంటాం. వీటికి భిన్నమైన అనుభవం ఓ మహిళ ఫేస్ చేసింది. ఓ రెస్టారెంట్ నుంచి ఆర్డర్ పెట్టుకున్న చికెన్ రాప్‌లో మనిషి వేలు చూసి షాకైంది. పోలీసులకు ఫిర్యాదు అందిన ఈ దారుణ ఘటన 2023లో న్యూయార్క్‌లోని అస్టోరియాలో చోటు చేసుకుంది. మాన్‌హాటన్‌కు చెందిన 43 ఏళ్ల మేరీ ఎలిజబెత్ స్మిత్ తరచుగా 'క్రియేట్ అస్టోరియా' అనే మెడిటరేనియన్ రెస్టారెంట్‌కు వెళ్లేది. ఆమెకు.. ఆ రెస్టారెంట్ అంటే ఎంతో నమ్మకం. ఒకరోజు తనకిష్టమైన చికెన్ రాప్‌ను ఆర్డర్ చేసుకుని తింటుంటే.. నోటిలో ఏదో విచిత్రమైన, గట్టిగావున్న పదార్థం తగిలింది. అనుమానం వచ్చి పరిశీలిస్తే.. అది ఓ మనిషి వేలు. ఆ భయంకర సంఘటనతో మేరీ ఎలిజబెత్ స్మిత్ తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. వేలిని తీసుకెళ్లి మరీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరీక్షల అనంతరం అది మానవ వేలేనని, ఒక మహిళకు చెందినదని నిర్ధారణ అయింది. ఈ అమానవీయమైన నిర్లక్ష్యానికి బాధ్యత వహించాలంటూ.. ఆమె రెస్టారెంట్‌పై భారీ పరిహారం కోరుతూ దావా వేసింది. ఈ ఆరోపణలను రెస్టారెంట్ యజమాని టెడ్డీ కరాజియన్నిస్ పూర్తిగా ఖండించారు. ఆ రోజు తమ రెస్టారెంట్‌లో ఏ మహిళా ఉద్యోగీ పని చేయలేదని వాదిస్తున్నారు. ఆ వేలి కొన డిఎన్ఎ పరీక్షకు మేరీ ఎలిజబెత్ స్మిత్ అంగీకరించలేదని కూడా ఆరోపించారు. దీనివల్ల కేసులో అనుమానాలు మరింత పెరిగాయి. ప్రస్తుతం కేసు విచారణ కొనసాగుతోంది. న్యాయస్థానం తుది తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు.



# క్రికెట్‌కు పుజారా గుడ్‌బై

భారత వెటరన్ క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా (37) ఆటకు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. పూజారా 2023 నుంచి జట్టుకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఫామ్‌లోకి వచ్చేందుకు కొన్ని నెలలుగా అతను చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో పూజారా క్రికెట్‌కు పూర్తిగా వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రిటైర్మెంట్‌పై పోస్టు పెట్టాడు. 'నయా వాల్'గా పేరొందిన పుజారా భారత్ తరఫున ఎన్నో విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు.

చివరిసారిగా 2023 జూన్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో ఇండియా టీమ్ తరఫున ఆడాడు. క్లాసికల్ టెక్నిక్, డిఫెన్స్‌కు పేరు గాంచిన పుజారా.. 15 ఏళ్లకు పైగా టెస్ట్ బ్యాటింగ్ లైనప్‌లో కీలకపాత్ర పోషించాడు. రాహుల్ ద్రావిడ్ తర్వాత భారత మిడిలార్డర్‌కు వెన్నెముకగా నిలిచిన పూజారా.. అనేక చారిత్రాత్మక భారత విజయాల్లో తనదైన ప్రతిభను కనబరిచాడు.

భారత జెర్సీ ధరించడం, జాతీయ గీతం ఆలపించడం, జట్టు కోసం నా వంతు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించడం.. ఇవన్నీ కేవలం మాటల్లో చెప్పలేని అనుభవాలని పుజారా అభివర్ణించాడు. అయితే ఎప్పుడైనా సరే ఇలాంటి మంచి విషయాలకు ముగింపు పలకాల్సిందే. అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నా.

ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు, రాజ్ కోట్ పట్టణం నుంచి కుటుంబంతో కలిసి వచ్చిన ఓ కుర్రాడు.. భారత క్రికెట్లోకి అడుగు పెట్టాలనే కలను నెరవేర్చుకున్నాడు. ఎన్నో అవకాశాలు వచ్చాయి. ఎంతో అనుభవం సాధించా. నా రాష్ట్రం, దేశం కోసం ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తా. ఈ సందర్భంగా బీసీసీఐ, సౌరాష్ట్ర క్రికెట్ అసోషియేషన్‌కు కృతజ్ఞతలు. క్రికెట్ కెరీర్ ఎదుగుదలకు ఎంతో తోడ్పాటు అందించారు. ఫ్రాంచైజీ, కౌంటీ క్రికెట్ ప్రతినిధులకూ ధన్యవాదాలు. నా మెంటార్లు, కోచ్‌లు, ఆధ్యాత్మిక గురువులు.. ఇలా ప్రతి ఒక్కరూ నా ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారు.

సహచర క్రికెటర్లు, సపోర్ట్ స్టాఫ్, నెట్ బౌలర్లు, అనలిస్టులు, అంపైర్లు, గ్రౌండ్ స్టాఫ్, స్కోరర్లు, మీడియా ప్రతినిధులు, స్పాన్సరర్లు, పార్టనర్స్, మేనేజ్మెంట్ సహకారం మరువలేనిది. కుటుంబ సభ్యులు, నా భార్య పూజ, నా కుమార్తె అదితి, స్నేహితులు.. ఇలా ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించారు. ఇక నుంచి మరింత సమయం నా కుటుంబానికి వెచ్చించేందుకు ప్రయత్నిస్తానని పుజారా వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్లోలోకి 2010లో అడుగు పెట్టిన పుజారా 103 టెస్టులు ఆడాడు. మూడు డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీల సాయంతో 7,195 పరుగులు చేశాడు. కేవలం ఐదు వన్డేలే ఆడిన అతడు 51 పరుగులు చేశాడు.

## పుజారా ఓ వారియర్..

రాహుల్ ద్రావిడ్ తరువాత భారత క్రికెట్లో అంతటి ఆధారపడతగిన క్రికెటర్‌గా పేరొందిన పుజారా రిటైర్మెంట్‌పై సోషల్ మీడియా వేదికగా పలు కామెంట్లు వచ్చాయి. భారత క్రికెట్ బోర్డు, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సహా మాజీ, ప్రస్తుత క్రికెటర్లు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో అతడి ప్రదర్శనను ఎప్పటికీ మరిచిపోలేమని.. అతడొక వారియర్ అని గంభీర్ అభివర్ణించాడు. తుపాను వచ్చినప్పుడు అతడు బలంగా, దృఢంగా నిలబడ్డాడు. ఆశలు ఆవిరైన సందర్భంలో పోరాటంతో ఊపిరిపోశాడు. కంగ్రాట్స్ పుజారా అని గౌతమ్ గంభీర్ పోస్టు పెట్టాడు. పలువురు మాజీలు, ప్రస్తుత క్రికెటర్లు పుజారాను ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

కంగ్రాట్స్ పుజారా. అద్భుతమైన కెరీర్‌ను ముగించావు. నీ పట్టుదల, నిబద్ధత, శ్రమించేతత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. నువ్వు సాధించిన విజయాల పట్ల గర్వంగా ఉంది. నీ రెండో ఇన్నింగ్స్ అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నా- వీరేంద్ర సెహ్వాగ్

మూడో స్థానంలో నువ్వు బ్యాటింగ్ వెళ్లడం చూసినప్పుడల్లా ఎంతో ధైర్యంగా ఉండేది. ప్రశాంతంగా ఆడేతీరు, టెస్టు క్రికెట్ పట్ల నీ ప్రేమ కనిపించేది. అద్భుతమైన టెక్నిక్, ఓర్పు, ఒత్తిడిలోనూ ఆడే విధానంతో జట్టుకు వెన్నెముకగా నిలిచేవాడివి. ఆస్ట్రేలియాలో 2018లో సిరీస్ నెగ్గడంలో నీ ప్రదర్శనా కారణమే. కొత్త చాప్టర్ మరింత ఆస్వాదించాలని ఆకాంక్షిస్తున్నా. కంగ్రాట్స్- సచిన్ టెండూల్కర్

నిస్వార్థం, పట్టుదలకు నీ కెరీర్ మంచి ఉదాహరణ. టెస్టు క్రికెట్‌లో స్ఫూర్తి నింపావు. ప్రత్యర్థి బౌలింగ్ దాడిని తుత్తునియలు చేయడంలో నీ సత్తా అపూర్వం. మైదానంలోకి దిగిన ప్రతిసారి అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు ప్రయత్నించావు. అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్‌ను సమంగా చూసిన ప్లేయర్‌వి. ఆట కోసం శ్రమించిన నీకు ధన్యవాదాలు- బీసీసీఐ

ధన్యవాదాలు పుజారా భయ్యా. క్రికెట్ కోసం అందించిన సేవలు మరువలేనివి- శుభ్‌మన్ గిల్

సిడ్నీ టు గబ్బా.. నాకు గుర్తుండిపోయే ఇన్నింగ్స్ వెనుక నువ్వూ ఉన్నావు. నీతో కలిసి ఆడిన రోజులు మరిచిపోలేను.

భారత క్రికెట్ కోసం మనిద్దరి భాగస్వామ్యం ఎప్పుడూ విలువైందే. కంగ్రాట్స్ పుజారా భయ్యా. అద్భుతమైన టెస్టు కెరీర్‌కు ముగింపు పలికావు. మున్ముందు మంచి జరగాలని కోరుకుంటున్నా - రిషభ్ పంత్

## తేలిపోయిన దక్షిణాఫ్రికా

భారీ లక్ష్యం ఎదురుగా ఉన్నప్పుడు దూకుడుగా ఆడాలి. కానీ, దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ అనుకున్నంత వేగంగా ప్రారంభం కాలేదు. క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోతూనే ఉంది. ఏ దశలోనూ విజయం సాధించేలా కనిపించలేదు. డెవాల్డ్ బ్రెవిస్ (49) కాసేపు పోరాడినా సరిపోలేదు. టోనీ డి జోర్జి (33), టెంబా బవుమా (19), కార్బిన్ బోష్ (17), రైయన్ రికిల్టన్ (11) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. ఆసీస్ బ్యాటర్లు పరుగుల వరద పారించిన పిచ్‌పై దక్షిణాఫ్రికా తేలిపోయింది. కూపర్ కన్నోల్లె (5/22) దెబ్బకు కుదేలైంది. కూపర్ తోపాటు బార్ట్ లెట్ 2, సీన్ అబాట్ 2, ఆడమ్ జంపా ఒక వికెట్ పడగొట్టారు.

**లక్ష్య ఛేదనలో 200 దాటలేదు..**

ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా మధ్య మూడు వన్డేల్లోనూ తొలుత బ్యాటింగ్ చేసిన జట్టే గెలవడం గమనార్హం. లక్ష్య ఛేదనకు దిగిన టీమ్ కనీసం 200 మార్క్‌ను కూడా తాకలేదు. ఈ మూడు మ్యాచుల్లో రెండు ఒకే మైదానంలో (ఆస్ట్రేలియాలోని మాకాయ్) జరిగాయి. తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 296 పరుగులు చేయగా.. ఆస్ట్రేలియా 198 పరుగులకే ఆలౌటైంది. ఇక రెండో వన్డేల్లో తొలుత సఫారీ జట్టు 277 పరుగులు చేయగా.. ఆసీస్ 193 పరుగులకే పరిమితమై ఓడింది. ఇప్పుడు ఆతిథ్య జట్టు 431 పరుగులు చేస్తే, దక్షిణాఫ్రికా 155 పరుగులకే ఆలౌటైంది.

ఇక ఈ మ్యాచ్లో సెంచరీలతో మెరిసిన కంగారూ జట్టు ఓపెనర్లు పలు అరుదైన రికార్డులను నమోదు చేశారు.

వన్డేల్లో దక్షిణాఫ్రికాపై అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పిన జోడీగా హెడ్- మార్ష్ రికార్డులకెక్కారు. ఇంతకుముందు ఈ వరల్డ్ రికార్డు ఇంగ్లండ్ ఆటగాళ్లు వి సోలంకి, మార్క్ ట్రెస్కోథిక్ పేరిట ఉండేది. వీరిద్దరూ 2003లో ఓవల్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన వన్డేలో తొలి వికెట్‌కు 200 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తాజా మ్యాచ్‌లో 22 ఏళ్ల రికార్డును హెడ్-మార్ష్ బ్రేక్ చేశారు.

దక్షిణాఫ్రికాపై ఒక వన్డే ఇన్నింగ్స్‌లో సెంచరీలు చేసిన మూడో ఓపెనింగ్ జోడీగా మార్ష్-హెడ్ నిలిచారు. వీరిద్దరి కంటే ముందు సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ.. వి సోలంకి, మార్క్ ట్రెస్కోథిక్ జోడీలు ఉన్నాయి.

వన్డేల్లో సౌతాఫ్రికాపై ఆసీస్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన మూడో ప్లేయర్‌గా హెడ్(142) నిలిచాడు. ఈ జాబితాలో ఆసీస్ మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2016లో కేయాన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన వన్డేలో వార్నర్ 173 పరుగులు చేశాడు.

## రషీద్ ఖాన్ కెప్టెన్: ఆసియాకప్‌కు అఫ్గాన్ జట్టు

వచ్చే నెలలో జరిగే ఆసియాకప్ కోసం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు 17 మంది సభ్యులతో కూడిన జట్టును ఆదివారం ప్రకటించింది. ఈ జట్టుకు స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ నాయకత్వం వహించనున్నాడు. సెప్టెంబర్ 9న అబుదాబిలో జరిగే టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో హాంకాంగ్‌తో అఫ్గానిస్థాన్ తలపడనుంది.

ఈ టోర్నీ ఆరంభానికి ముందు అఫ్గాన్ జట్టు.. యూఏఈ, పాకిస్తాన్‌తో ముక్కోణపు సిరీస్ ఆడనుంది. ఆసియాకప్ సన్నాహకాల్లో భాగంగా ఈ మక్కోణపు సిరీస్‌ను ఏర్పాటు చేశారు.

రషీద్ ఖాన్‌కు డిప్యూటీగా వికెట్ కీపర్ బ్యాటర్ రహ్మానుల్లా గుర్బాజ్ వ్యవహరించనున్నాడు. ఆసియాకప్ ఎంపికైన జట్టులో చాలా మంది ఆటగాళ్లు ట్రై సిరీస్లో పాల్గొంటారని ఏసీబీ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా ట్రై- సిరీస్ ఆగస్టు 29న ప్రారంభమై, సెప్టెంబర్ 7న ముగియనుంది.

ఆసియాకప్-2025కు అఫ్గాన్ జట్టు ఇదే

రషీద్ ఖాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, దర్విష్ రసూలీ, సెదిఖుల్లా అటల్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, ముజీబ్ ఉర్ రహమాన్, అల్లాహ్ గజన్ఫార్. నూర్ అహ్మద్, ఫారిక్ అహ్మద్ మాలిక్, నవీన్-ఉల్-హక్, ఫజల్లాక్ ఫరూకీ

రిజర్వ్ ఆటగాళ్లు: వఫినుల్లా తారఖాల్, సంగ్యాల్ ఖరోటే, అబ్దుల్లా అహ్మదాబాయ్

**ఆసియాకప్ గ్రూప్ దశలో అఫ్గాన్ షెడ్యూల్**

హాంకాంగ్‌తో- సెప్టెంబర్ 9 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి
బంగ్లాదేశ్‌తో -సెప్టెంబర్ 16 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి
శ్రీలంకతో -సెప్టెంబర్ 18 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి

## టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో షరపోవా



టెన్నిస్ మాజీ స్టార్ మరియా షరపోవా, డబుల్స్ మాజీ నెంబర్‌వన్ జోడీ, బ్రయాన్ బ్రదర్స్‌కు టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. 2004 వింబుల్డన్‌లో సెరెనా విలియమ్స్‌ను ఓడించి ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన షరపోవా.. 2006లో యూఎస్ ఓపెన్, 2008లో ఆస్ట్రేలియన్ ఓపెన్‌తోపాటు రెండు ఫ్రెంచ్ ఓపెన్ టైటిళు సాధించింది. నెం.1 ర్యాంక్‌ను అందుకొన్న తొలి రష్యన్ ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. 2020లో రిటైర్‌మెంట్ ప్రకటించింది. డబుల్స్ సోదరులు బాబ్, మైక్ బ్రయాన్‌లు 2012 ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించారు. 438 వారాలపాటు నెం.1 ర్యాంక్‌లో నిలిచారు.

## ఆస్ట్రేలియాకు భారీ ఊరట విజయం

**- 276 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం**

**- హెడ్, మార్ష్, గ్రీన్ సెంచరీలు**



దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు కోల్పోయిన ఆస్ట్రేలియాకు 'భారీ' ఊరట విజయం దక్కింది. నామమాత్రమైన ఆఖరి మ్యాచ్‌లో ఏకంగా 276 పరుగుల తేడాతో సఫారీ జట్టును ఆసీస్ చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా 155 పరుగులకే కుప్పకూలింది.

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు అదిరే ఆరంభం దక్కింది. తొలి వికెట్‌కు ట్రావిస్ హెడ్ (142: 103 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లు), మిచెల్ మార్ష్ (100: 106 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులు) ఏకంగా 250 పరుగులు జోడించారు. హెడ్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కామెరూన్ గ్రీన్ (118 నాటౌట్ : 55 బంతుల్లో 6 పోర్లు, 8 సిక్స్ లు) విశ్వరూపం ప్రదర్శించాడు. శతకం చేసిన కాసేపటికే మార్ష్ ఔటైన తర్వాత వచ్చిన అలెక్స్ కేరీ (50 నాటౌట్: 37 బంతుల్లో) కూడా దడదడలాడించాడు. కేరీ, గ్రీన్ ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఆసీస్ తరఫున వేగంగా సెంచరీ బాదిన రెండో బ్యాటర్‌గా గ్రీన్ నిలిచాడు. మార్ష్‌తో కలిసి గ్రీన్ మూడో వికెట్‌కు కేవలం 81 బంతుల్లో 164 పరుగులు జోడించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు కేశవ్ మహరాజ్, సెనురన్ ముతుస్వామి చెరో వికెట్ తీశారు.

# మలయాళీని కాకపోవచ్చు..



జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమా ట్రైలర్ విడుదల అనంతరం జాన్వీపై నెట్టింట ట్రోల్స్ మొదలయ్యాయి. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేరళ బ్యాక్ డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్‌లాంటి వారు ప్రశ్నించారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో జాన్వీ వాటిపై స్పందించారు. "అవును నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపట్ల నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా. ఇది వినోదాత్మక కథ. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది" అని జాన్వీ పేర్కొన్నారు.

కేరళ యువతి, ఢిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. సుందరి దామోదరం పిళ్లైగా జాన్వీ, పరమ్ సచ్‌దేవ్‌గా సిద్ధార్థ్ నటించారు. తుషార్ జలోటా దర్శకత్వం వహించిన సినిమా 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. "కేరళ.. మలయాళం మోహన్‌లాల్, తమిళనాడు.. తమిళ్ రజనీకాంత్, ఆంధ్ర.. తెలుగు అల్లు అర్జున్, కర్ణాటక.. కన్నడ యష్" అంటూ జాన్వీ చెప్పిన డైలాగులు ట్రైలర్లో హైలైట్.

# ఊహించని పోస్టర్‌తో 'ఓజి'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన భారీ యాక్షన్ చిత్రమే "ఓజి". పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే భారీ హైప్ ని సొంతం చేసుకున్న ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ ఇపుడు రెండో సాంగ్ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఒక పవర్ ఫుల్ ఫస్ట్ సింగిల్ తర్వాత నెక్స్ట్ సాంగ్ గా మేకర్స్ ఒక బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ ని ప్లాన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

దీనితో 'ఓజి' నెక్స్ట్ సాంగ్ గా సువ్వి సువ్వి అనే నెంబర్ ని అనౌన్స్ చేశారు. ఇక ఈ పాటని ఈ ఆగస్ట్ 27న వినాయక చవితి కానుకగా ఉదయం 10 గంటల 8 నిమిషాలకి రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసేసారు. అయితే దీనిపై పోస్టర్ మాత్రం ఊహించని రేంజ్ లో ఉందని చెప్పాలి. దాదాపు పవన్, ప్రియాంక లపై ఇలాంటి



బ్యూటిఫుల్ పోస్టర్ ని ఎవరూ ఊహించి ఉండకపోవచ్చు.

మరి సంగీత దర్శకుడు థమన్ ఈసారి ఎలాంటి నెంబర్ అందించాడో తెలియాలి అంటే ఈ కొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఈ చిత్రానికి డీవీవీ దానయ్య నిర్మాణం వహించగా ఈ సెప్టెంబర్ 25న సినిమా పాన్ ఇండియా లెవెల్లో గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది.

# సాంగ్‌తో సీటీ కొట్టిస్తారట..!




ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న విజువల్ ట్రీట్ చిత్రమే "ది రాజా సాబ్". చాలా కాలం తర్వాత ప్రభాస్‌నుంచి వస్తున్న మంచి ఎంటర్‌టైనర్ సినిమా ఇది. కాగా ఆ మధ్య వచ్చిన టీజర్‌తో మంచి అంచనాలు సెట్టయ్యాయి. ఇక సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ఇంకో క్రేజీ ట్రీట్ అప్డేట్ ఇపుడు వచ్చింది. సినీ పాటల రచయిత రామజోగయ్య శాస్త్రి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విషెస్ చెబుతూ సినిమా ఇంట్రో సాంగ్‌గా అయన అద్భుతమైన సాహిత్యాన్ని అందించినట్టుగా కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ సాంగ్ థియేటర్స్‌లో మీతో విజిల్ కొట్టించేలా ఉంటుందని మాస్ ప్రామిస్ చేస్తున్నారు. దీనితో ఇంట్రో సాంగ్ కోసం అభిమానులు ఎగ్జైట్ అవుతున్నారు. సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

# నా పాటను గుర్తుపట్టారు!



ప్రముఖ గాయని కెఎస్ చిత్ర సినీ ప్రస్థానానికి 45 ఏళ్లు. ఈ సందర్భంగా బెంగళూరులో ఇటీవల ప్రత్యేక వేడుక నిర్వహించారు. ఆ ఈవెంట్‌కు హాజరయ్యే ముందు ఆమె ఓ హోటల్‌కు వెళ్లగా.. అక్కడి సిబ్బంది గుర్తుపట్టలేదట. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చిత్ర స్వయంగా ఈ సంగతి చెప్పారు. "సిబ్బంది నా వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా.. 'పియా బసంతీ రే' పాట తెలుసా? అని అడిగా. వాళ్లు తెలుసు అని అన్నారు. 'ఆ పాట పాడింది నేనే అని సమాధానమిచ్చా" అని గుర్తుచేసుకున్నారు. పాటలు పాడే విధానంలో వచ్చిన మార్పులు గురించి చిత్ర మాట్లాడుతూ.. "ఒకప్పుడు ఆర్కెస్ట్రాతో కలిసి రిహార్సల్స్ చేసేవాళ్లం. నేను తొలుత ట్యూన్ గురించి తెలుసుకుంటా. పాట పాడటం ప్రాక్టీస్ చేస్తా. తర్వాత రికార్డింగుకు వెళ్తా. డ్యూయెట్ అయినా ఇద్దరు సింగర్స్ కలిసి స్టూడియోలో పాడే పరిస్థితి ఈ రోజుల్లో లేదు" అని అన్నారు.

"కన్నడ సినిమాలకు సంబంధించి.. ఇళయరాజా, రాజన్– నాగేంద్ర, గురుకిరణ్, హంసలేఖలాంటి ఎందరో సంగీత దర్శకులతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. కన్నడలో.. రెండు రోజుల్లో 25 పాటలు పాడిన సందర్భాలూ ఉన్నాయి. కన్నడ చదవగలను కానీ రాయలేను. కర్ణాటక వస్తే.. తెలుగు, తమిళంలో మాట్లాడుతుంటా. కన్నడ పాట పాడాల్సి వచ్చినప్పుడు ఆయా పదాలకు అర్థం తెలుసుకుని పాడతా. ఏఐలాంటి అధునాతన సాంకేతికతవల్ల ఉపయోగాలున్నాయి. కానీ, మనిషిలా అది పాటకు సహజత్వాన్ని తీసుకురాలేదు" అని పేర్కొన్నారు.

# రీమేక్‌లో అతిథిగా...




బాలీవుడ్ హీరోలు అక్షయ్‌కుమార్, సైఫ్ అలీఖాన్ కలిసి నటిస్తోన్న చిత్రంలో మలయాళ హీరో మోహన్‌లాల్ భాగం కానున్నారు. ఆ సినిమాలో అతిథి పాత్రలో సందడి చేయనున్నారు. అక్షయ్, సైఫ్ ప్రధాన పాత్రల్లో మలయాళ దర్శకుడు ప్రియదర్శన్ 'హైవాన్' సినిమాను శనివారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలు పంచుకున్నారు. ఈ మూవీలో మోహన్‌లాల్ అతిథిగా కనిపిస్తారని, ఆ రోల్ ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తుందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం– ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మలయాళ మూవీ 'ఒప్పం' రీమేక్‌గా 'హైవాన్' రూపొందుతోంది. స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌లో మార్పులు చేసి తెరకెక్కిస్తున్నట్టు దర్శకుడు చెప్పారు. ఇక ఒరిజినల్ మూవీలో హీరోగా చేసి.. రీమేక్‌లో అతిథి పాత్రలో మోహన్‌లాల్ కనిపించనుండటం విశేషం. మోహన్‌లాల్ హీరోగా తన వందో చిత్రం ప్లాన్ చేస్తున్నట్టు ప్రియదర్శన్ తెలిపారు. ఆ సినిమాని వచ్చే ఏడాది ప్రారంభించే అవకాశాలున్నాయన్నారు. ముంబయిలోనే 'హైవాన్'ను చిత్రీకరించాలనుకున్నా అనుమతి లభించకపోవడంతో కొచ్చిలో ప్రారంభించినట్టు తెలిపారు. మోహన్‌లాల్, సముద్రఖని ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన 'ఒప్పం' సినిమా షూటింగ్ చేసిన ప్రాంతంలోనే కొత్త సినిమాని చిత్రీకరించడం ఆనందంగా ఉందన్నారు. అక్షయ్‌కుమార్‌ను బాలీవుడ్ మోహన్‌లాల్‌గా పేర్కొన్నారు.

# అందుకే.. వద్దనుకున్నా



నటులెవరైనా ఓ పాత్రతో మంచి ఇమేజ్ సొంతం చేసుకుంటే. తదుపరి సినిమాల్లోనూ అలాంటి క్యారెక్టర్లే దక్కుతుంటాయి. 33 ఏళ్ల మలయాళ నటి శ్వాసిక పరిస్థితీ ఇదే. తమిళ సినిమా 'లబ్బర్ పందు'లో హీరోయిన్ తల్లిగా నటించి అలరించింది. దీంతో చాలామంది దర్శకులు మదర్ రోల్స్ ఆఫర్ చేస్తున్నారని, తల్లిగా నటించే ఆసక్తి లేకే 'పెద్ది' చిత్రాన్ని తిరస్కరించానని శ్వాసిక ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. "ఒకవేళ పెద్దిలో హీరోకు తల్లిగా నటిస్తే కెరీర్ ఎలా ఉంటుందో నాకు తెలియదు. ప్రస్తుతానికి అలాంటి రోల్స్ చేయాలని లేదు. భవిష్యత్తులో ఇలాంటి అవకాశం వస్తే ఆలోచిస్తా" అని పేర్కొంది. శ్వాసిక తెలుగు ప్రేక్షకులకు పరిచయమే. జులైలో విడుదలైన నితిన్ 'తమ్ముడు' మూవీలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రతో ఆకట్టుకుంది.